తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 32
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 13-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

# రియల్ బూమ్
## ఈస్ట్ ఆర్ వెస్ట్.. వాపా.. బలుపా



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12 :**
ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారిపోయాయి.తెలంగాణ విడిపోతే హైదరాబాద్ నగరం నుంచి సగం జనాభా వెళ్ళిపోతుందని, నగర అభివృద్ధి కుంటుపడుతుందని మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా కుదేలైపోతుందని చాలా మంది రాష్ట్ర విభజన జరిగే దాకా చెబుతూ వచ్చారు. అయితే దానికి భిన్నంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా

మిగతా 2 లో

# మధుప్రియ పొలిటికల్ ఎంట్రీ




**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12 :**
'ఆడపిల్లనమ్మా.. నేను ఆడపిల్లనమ్మా..' అంటూ ఒక చిన్నపిల్ల పాడిన పాట తెలంగాణ రాష్ట్రాన్ని ఊపేసింది, సరిగ్గా 15 ఏళ్ల తర్వాత అదే పిల్ల పాడిన వచ్చిండే.. వచ్చిండే అనే పాట సంచలనగా మారింది. ఈ రెండు పాటల్లో మనం చెప్పుకుంటుంది తెలంగాణ ఫోక్ అండ్ ప్లే బ్యాక్ సింగర్ మధుప్రియ గురించే.. చిన్నపిల్లల నుంచి పండు ముసళ్ళదాక మధుప్రియ అంటే తెలియని వాళ్ళు లేరు. అలాంటి మధుప్రియ ఇప్పుడు మరోసారి వార్తల్లోకి ఎక్కబోతున్నారు. మధుప్రియ పాటకి పెట్టింది పేరు .. మధుప్రియ చిన్న వయసులోనే బెస్ట్ ఫోక్ సింగర్ గా ప్లే బ్యాక్ సింగర్ గా మంచి పేరు సంపాదించుకుంది... ఇదంతా బాగానే ఉంది కానీ మధుప్రియ ఇప్పుడు సడన్ గా వార్తలోకి ఎక్కారు.కొద్ది రోజుల క్రితం ఫోక్ సింగర్ సాయి చందు మరణం తర్వాత మధుప్రియ అసిఫాబాద్ సభలో సాయి చందు ప్లేసులో ప్రత్యక్షమవడంతో మధుప్రియ పైన ఒక్కసారిగా వార్తలు వచ్చాయి. టీఆర్ఎస్ నిర్వహించే ఏ పొలిటికల్ పార్టీ మీటింగ్ కైనా సాయి చందు నేతృత్వం వహించేవాడు. అలాంటిది సాయి చందు చనిపోయిన రెండో రోజే జరిగిన సభలో మధుప్రియ ప్రత్యక్షమవడం ఒకసారిగా సంచలనంగా

మిగతా 2 లో

## లూనార్ 25 వర్సెస్ చంద్రయాన్
ల్యాండింగ్ 12 రోజులు..
40 రోజులు.. ఖర్చు
2000 కోట్లు.. 500 కోట్లు

4 లో





2 లో

# చిన్నారిని చంపింది చిరుతే

తిరుమల నడకదారిలో చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయిన లక్షిత మృత దేహానికి పోస్టుమార్టం పూర్తయ్యింది. లక్షిత మృతికి చిరుతే కారణం తేల్చారు ఫోరెన్సిక్ నిపుణులు. లక్షితను చిరుత చంపి తిన్నట్లు నిర్ధారించారు. తల భాగంపై అటాక్ చేసిన చిరుత.. ఆ తల భాగాన్ని తినేసినట్లు తెలిపారు. ఇక పోస్టుమార్టం అనంతరం అనంతరం లక్షిత మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీ నుంచి నెల్లూరుకు తరలించారు. లక్షిత మృతితో ఇటు కుటుంబంలో, అటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రుయా ఆస్పత్రిలో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. టీటీడీ, ఫారెస్ట్ అధికారుల తీరును తప్పుపట్టారు లక్షిత తల్లి. వన్య మృగాలు వరుసగా దాడులు చేస్తుంటే.. మెట్ల మార్గాన్ని ఎందుకు మూసివేయడం లేదని ప్రశ్నించారు. భక్తుల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని లక్షిత తల్లి కన్నీరుమున్నీరయ్యింది. తమ బిడ్డ మృతికి అధికారుల తీరే కారణమని ఆరోపించారు బాధిత కుటుంబ సభ్యులు. భద్రతా చర్యలు తీసుకుని ఉంటే తమ బిడ్డ ప్రాణాలు పోయేవి కాదు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఇక చిన్నారి లక్షిత తిరిగి రాదని తెలిసి పుట్టెడు దుఖంతో గుండెలవిసేలా రోధిస్తోంది ఆ చిన్నారి తల్లి.



## ప్రపంచ ప్రఖ్యాత ఈఫిల్ టవర్ కు బాంబు బెదిరింపు

**జయభేరి, ఫ్రాన్స్ :**
ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరంలో కొలువై ఉన్న ప్రపంచ ప్రఖ్యాత ఈఫిల్ టవర్ కు బాంబు బెదిరింపు వచ్చింది. నిత్యం వేలాది మంది సందర్శించే ఈఫిల్ టవర్ ను బాంబు బెదిరింపు నేపథ్యంలో భద్రతా బలగాలు తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఇందులోని మూడు ఫ్లోర్ల నుంచి పర్యాటకులను, సిబ్బందిని ఖాళీ చేయించారు. కింది భాగంలో ఉన్న సందర్శన స్థలం నుంచి కూడా పర్యాటకులను బయటికి పంపించి వేశారు. ఈఫిల్ టవర్ నిర్వహణ సంస్థ ఎస్ఈటీఈ (SETE) దీనిపై స్పందించింది. బెదిరింపు కాల్ వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించామని ఎస్ఈటీఈ అధికార ప్రతినిధి తెలిపారు. పోలీసులు, బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్ వెంటనే అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టినట్టు, అక్కడున్న ఓ రెస్టారెంటులోనూ సోదాలు నిర్వహించినట్టు వివరించారు. ఏదేమైనా, ఇదొక అరుదైన పరిస్థితి అని పేర్కొన్నారు. కాగా, ఈఫిల్ టవర్ వద్ద బాంబు ఉన్నదీ, లేనిదీ ఇంకా నిర్ధారణ కాలేదు.


## గ్రూప్2' పరీక్షపై ఆగస్టు 14న నిర్ణయం



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12:**
గ్రూప్2 పరీక్ష వాయిదా కోరుతూ 150 మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఇతర పరీక్షల నేపథ్యంలో గ్రూప్2 పరీక్ష వాయిదా వేయాలని అభ్యర్థులు కోర్టును కోరగా.. ఇప్పటికే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈ తరుణంలో వాయిదా కష్టమని టీఎస్‌పీఎస్సీ కౌన్సిల్ తమ వాదనలు హైకోర్టు ముందు వినిపించింది. గ్రూప్2 పరీక్ష నిర్వాహణపై సోమవారం(ఆగస్టు 14) స్పష్టమైన ప్రకటన చేస్తామని టీఎస్‌పీఎస్సీ కౌన్సిల్ హైకోర్టుకు స్పష్టం చేసింది. దీంతో కచ్చితంగా ఆ తేదీ తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. ఆగస్టు 14కి విచారణ వాయిదా వేసింది కోర్టు.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం తెలంగాణలో ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్2 పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే, గ్రూప్2 పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ 150 మంది అభ్యర్థులు ఆగస్టు 10న హైకోర్టును ఆశ్రయించారు. గురుకుల టీచర్ పోస్టులతో పాటు పాలిటెక్నిక్ జూనియర్ లెక్చర్ల పరీక్షల నేపథ్యంలో గ్రూప్2 వాయిదా వేయాల్సిందిగా కోర్టును అభ్యర్థించారు. అగస్టు 2 నుండి 30 వరకు రకరకాల పరీక్షలు జరగనున్నాయని, గ్రూప్2 రాసే అభ్యర్థులు మిగిలిన పరీక్షలు కూడా రాస్తున్నారని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్2 పరీక్ష కోసం 5.5 లక్షలు మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే గ్రూప్2 పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. 1,535 సెంటర్‌లను ఎంపిక చేశాం. ఐదున్నర లక్షల మంది అభ్యర్థుల్లో.. పిటిషన్ వేసింది కేవలం 150 మంది మాత్రమే. అయినప్పటికీ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఆగస్టు 14న స్పష్టమైన నిర్ణయం ప్రకటిస్తామని టీఎస్‌పీఎస్సీ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు. ఒకే నెలలో ముఖ్యమైన పరీక్షలను నిర్వహిస్తుండటంతో.. తమకు అన్యాయం జరుగుతోందని, గ్రూప్2 పరీక్ష వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు కోరుతుండగా.. ఒకే పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు మాత్రం పరీక్ష నిర్వహించాల్సిందే అని పట్టుబడుతున్నారు. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ అందుబాటులో లేనందున రెండు రోజుల సమయం పడుతుందని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనిత రామచంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే గ్రూప్2 పరీక్ష షెడ్యూలు ప్రకారమే ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'గ్రూప్2' పరీక్ష వాయిదా వేయాలని ఒకవైపు ధర్నాలు, నిరసనలు కొనసాగుతుండగానే.. మరోవైపు 'గ్రూప్2' పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆగస్టు 9, 30 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్2 పరీక్ష వాయిదా వేయాలంటూ 150 మంది అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గురుకుల, ఇతర నియామక పరీక్షలు ఉన్నందున గ్రూప్2ను రీషెడ్యూల్ చేయాలని పిటిషన్‌లో కోరారు.

## కాలి నడక దారిలో భక్తుల్లో వణుకు

5 లో



## బోల్డ్ లుక్స్‌తో కేక



6 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## రియల్ బూమ్

మారిపోయాయి. వాహనాల సంఖ్య లక్షల్లో పెరుగుతండడంతో ఒకప్పుడు విశాలంగా కనిపించిన ఔటర్ రింగు రోడ్డు ఇపుడు ఇరుకుగా మారుతోంది. ముందుగా మాధాపూర్ హైటెక్ సిటీ.. ఆ తర్వాత మెల్లిగా మైండ్ స్పేస్ మీదుగా నానక్‌రామ్‌గూడ దిశగా ఐటీ సంస్థలు విస్తరించాయి. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచి ప్రతీ సంస్థకు హైదరాబాద్ సిటీలో ఓ బ్రాంచీ వుందంటే అతిశయోక్తి కాదు. ఇంకా వెల్లువెత్తుతున్న ఐటి సంస్థ పెట్టుబడుల కారణంగా పశ్చిమ, నైరుతి హైదరాబాద్ శివార్లలో భూముల లభ్యత తగ్గిపోతోంది. దాంతో ఔటర్ రింగు రోడ్డుకు అవతల కూడా ఐటి సంస్థలకు భూములను కేటాయించడం మొదలైంది. కోకాపేట పరిధిలో ప్రస్తుతం నిర్మాణమవుతున్న నియో పోలిస్ మరో గేమ్ చేంజర్ కాబోతోంది. నియోపోలిస్ పూర్తయితే ఆ దిశగా శంకర్ పల్లి వరకు నగరం శర వేగంగా విస్తరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే హెచ్‌ఎండీఏ రోడ్ల విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈక్రమంలో తాజాగా కోకాపేట, బుద్వేల్ ప్రాంతాల్లో ప్రభుత్వం భూములను వేలం వేసింది. ఈ రెండు వేలం పాటల్లో పలు నిర్మాణ రంగ సంస్థలు పోటీకి దిగి భూములను వందల కోట్లల్లో కొనుగోలు చేశాయి. అప్‌సెట్ ప్రైస్‌ని దాటేసి భూములు వందల కోట్లలో అమ్ముడయ్యాయి. కోకాపేటలో అయితే ఎకరం కనీసం ధర 25 కోట్ల రూపాయలుగా హెచ్‌ఎండీఏ నిర్ణయించగా.. ఏకంగా 100 కోట్ల 75 లక్షలకు ఒక ఎకరం చొప్పున వేలంలో అమ్ముడయ్యాయి. ఒకవైపు ఐటీ సంస్థలు పోటీ పడుతూ వుండడం, ఆ సంస్థల్లో పెరిగిపోతున్న ఉద్యోగులకు వసతి సౌకర్యాల కల్పన కోసం రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున స్కైస్క్రాపర్ల వంటి బహుళ అంతస్తుల అపార్ట్ మెంట్స్ నిర్మిస్తూ వుండడంతో హైదరాబాద్ నగర నైరుతి, పశ్చిమ దిశగా శరవేగంగా విస్తరిస్తోంది. దానికి అనుగుణంగానే భూముల రేట్లు గణనీయంగా పెరిగిపోతున్నాయి. దీనికి హైదరాబాద్ సిటీ ఐటీ సంస్థలను, రియల్ ఎస్టేట్ డెవలపర్లను ఆకట్టుకుంటూనే ఉంది. హైదరాబాద్ సిటీలో భూములు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి అనడానికి కోకాపేట్, బుద్వేల్ ప్రాంతాల్లో వేలం పాటలే నిదర్శనం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక్క కోకాపేట ప్రాంతంలో 45 ఎకరాల భూమిని వేలం వేయడం ద్వారా సుమారు 3,300 కోట్ల రూపాయలను ఆర్జించింది. దీనికి కారణం కోకాపేట పరిసరాల్లో చాలా పెద్ద ఐటి కంపెనీలు తమ ప్రాంగణాలను ఏర్పాటు చేసుకోవడమేనని విశ్లేషకులు అంటున్నారు. ఎంఎస్ఎన్ ఫార్మాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత్రీస్ ఇన్వెస్ట్‌మెంట్స్, రాజపుష్ప ప్రాపర్టీస్, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, డి బ్లూయోక్ అండ్ పీ మంగత్రామ్, ప్రాపర్టీస్ ఎల్ఎల్పీ, హ్యాపీ హైట్స్ నియోపోలిస్ వంటి సంస్థలు తమ కంపెనీల అభివృద్ధి కోసం హైదరాబాద్ భూములను వందల కోట్లకు కొనుగోలు చేశాయి. మరోవైపు సివిక్ అథారిటీ కోకాపేట్‌లోని నియోపోలిస్‌లో ఓపెన్ ప్లాట్లకు కూడా ఈవేలం నిర్వహించింది. ఈ వేలం ద్వారా హెచ్‌ఎండీఏకు 1,586.50 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఆగస్టు 10వ తేదీన నైరుతి హైదరాబాద్ ప్రాంతంలోని బుద్వేల్‌లో భూములను హెచ్‌ఎండీఏ వేలం వేయగా అనూహ్య స్పందన వచ్చింది. అయితే కోకాపేట లాగా ఎకరం వంద కోట్ల కాకపోయినా మొత్తం వంద ఎకరాలను వేలం వేస్తే ఏకంగా 3,625 కోట్ల రూపాయల ఆదాయం హెచ్‌ఎండీఏకు సమకూరింది. అంటే భూములను అమ్ముకోవడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోకాపేట, బుద్వేల్ కలిపి ఏకంగా ఏడు వేల కోట్ల రూపాయలను కేవలం పది రోజుల వ్యవధిలో సమకూర్చుకుందన్నమాట. కోకాపేట స్థాయిలో బుద్వేల్ వేలం సాగకపోయినప్పటికీ ఆదాయం మాత్రం బాగానే సమకూరింది. ముందుగా ఆశించిన దానికంటే డబుల్ ఆదాయం రావడంతో హైదరాబాద్ భూములకున్న డిమాండ్ ఏమిటో అర్థమైపోయింది. నగర శివార్లలోని రాజేంద్ర నగర్ సమీపంలో వున్న బుద్వేల్ కొండ మీద వంద ఎకరాల భూములను రెండు సెషన్లలో వేలం వేశారు. వంద ఎకరాల భూమిని మొత్తం 14 ప్లాట్లుగా విభజించి వేలం నిర్వహించారు. మార్నింగ్ సెషన్‌లో మొత్తం 7 ప్లాట్లకు ఈవేలం నిర్వహించగా 2 వేల 57 కోట్లకు అవి అమ్ముడయ్యాయి. మధ్యాహ్నం సెషన్‌లో మరో ఏడు ప్లాట్లు వేలం వేశారు. వాటికి 1,568 కోట్లు వచ్చాయి. వీటిలో 15 నెంబర్ ప్లాటు అత్యధికంగా ఎకరం 41.75 కోట్లు పలికింది. 15వ ప్లాటులో మొత్తం 7.16 ఎకరాల భూమి వుంది. 298.93 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. రియల్ ఎస్టేట్ పరంగా బుద్వేల్ అత్యంత కీలకం కావడం వల్లనే సంస్థలు పోటీ పడి మరీ బిడ్లు వేసినట్లు అర్థమవుతోంది. స్ట్రాటెజికల్లీ ఈ ప్రాంతం కీలకమని భావించడం వల్లనే భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతంలో విల్లాలు, హై లెవెల్ అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరిగితే పక్కనే వున్న హిమాయత్ సాగర్ వ్యూ సూపర్‌గా వుంటుందని అంటున్నారు.ఓవైపు కోకాపేట, మరోవైపు బుద్వేల్ భూములు వందల కోట్ల రూపాయలకు అమ్ముడవడంతో హైదరాబాద్ సిటీలోని రియల్ ఎస్టేట్ సంస్థలు దానికి సొమ్ము చేసుకునేందుకు అప్పుడే రంగంలోకి దిగాయి. ఈ ట్రెండు కోకాపేట వేలం నాడే మొదలైనా.. తాజాగా బుద్వేల్ భూముల వేలం తర్వాత మరింత ఊపందుకుంది. నైరుతి, పశ్చిమ హైదరాబాద్ శివార్లలో నగర విస్తీర్ణం చేవెళ్ళ, శంకర్‌పల్లి, సంగారెడ్డి మీదుగా సదాశివపేట దాకా పెరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. దానికి తోడు ఇటీవల జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీలో మెట్రో రైలును ఏకంగా 415 కిలోమీటర్ల మేర విస్తరించాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరుగుతోంది. ముందుగా ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని భావిస్తున్నారు. ప్రస్తుత మెట్రోని నిర్మించిన ఎల్ అండ్ టీకే ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తారని తెలుస్తుంది. సెప్టెంబర్ నెలలో నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారని అంటున్నారు. సిటీ నుంచి నలుమూలలా ఔటర్ రింగు రోడ్డు దాకా మెట్రో రైలు వేయాలని తలపెట్టిన నేపథ్యంలో వచ్చే నాలుగైదు సంవత్సరాలలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌కు రెక్కలు రావడం ఖాయంగా వుంది. దానికితోడు రియల్ ఎస్టేట్ సంస్థల జిమ్మిక్కులు తోడైతే భూముల ధరలతోపాటు ప్లాట్లు, ఫ్లాట్లతోపాటు కమర్షియల్ స్పేసెస్ ధరలు ఆకాశాన్నంటడం తప్పనిసరిగా కనిపిస్తోం.

## మధుప్రియ పొలిటికల్ ఎంట్రీ



మారింది. సాయి చందు మరణం తర్వాత తన తోటి సింగర్లతో ఆమె వ్యవహరించిన తీరు, తాజాగా ప్రజా గాయకుడు గద్దర్ మరణం తర్వాత ఆమె చుట్టూ జరిగిన ఒక సంఘటన ఆమెను రాజకీయాల్లోకి వస్తుందన్న చర్చకు దారి తీసింది. ప్రత్యక్ష రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని మధుప్రియ తెలంగాణ రాజకీయాల్లోకి రావాలంటుకుంటుందన్న గుసగుసలు ప్రారంభమయ్యాయి.ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం తర్వాత ఆమె ఎర్రటి కండువా భుజం పైన వేసుకుని ఎల్బీ స్టేడియం అంతా కలియ తిరిగారు. ఆమె చుట్టూ కుటుంబ సభ్యులతో పాటుగా చాలామంది యంగ్ ఫోక్ సింగర్స్ ఉన్నారు. అనేకమంది లీడర్లతో మాట్లాడుతూ మధుప్రియ అక్కడికి వచ్చిన గద్దర్కి నివాళులు అర్పించడానికి వచ్చిన అందరితో మాట్లాడుతూ తిరిగారు. ఆమె తిరుగుతున్నంతసేపు ఆమె భుజం పైన ఒక ఎర్రటి కండువా కనిపించింది. ఇక ఎల్బీ స్టేడియం నుంచి ఆల్వాల్ వరకు జరిగిన గద్దర్ అంతిమయాత్రలో సైతం అదే కండువాతో ఆమె కనిపించారు. తన భుజం పైన ఉన్న ఎర్రటి కండువా గురించి అందరూ అడిగిన మధుప్రియ మాత్రం ఏ మాత్రం స్పందించలేదు.మధుప్రియ సొంత ఊరు గోదావరిఖని. ఇది రామగుండం నియోజకవర్గంలో ఉంది. దీంతో రామగుండం నియోజకవర్గం నుంచి ఆమె పొలిటికల్ ఎంట్రీ ప్రారంభం కాబోతున్న చర్చ ప్రారంభమైంది. మున్నూరు కాపు సామాజిక వర్గానికి సంబంధించిన కుటుంబంలో పుట్టిన మధుప్రియ అక్కడి నుంచే తన రాజకీయ అరంగేట్రం చేయడానికి ప్లాన్ వేసుకున్నట్టుగా తెలుస్తోంది. రామగుండం నియోజకవర్గం జనరల్ కాన్స్టెన్సీ కావడంతో ఆమె రాజకీయ భవిష్యత్తు రామగుండం నుంచే ప్రారంభమవుతుందని చర్చ అయితే ప్రారంభమైంది. ఇప్పటికిప్పుడు రాజకీయాలకు రాకపోయినా రానున్న ఐదేళ్ల కాలంలో ఆమె మరింతగా ప్రజల్లోకి చొచ్చుకపోయి రాజకీయాల్లోకి వస్తారన్న చర్చ అయితే స్టార్ట్ అయింది. చూడాలి ఫోక్ సింగర్ గా తెలంగాణలో పేరు సంపాదించిన మధుప్రియ రాజకీయాలకు వస్తారా లేకుంటే ఫోక్ సింగర్ గా, ప్లే బ్యాక్ సింగర్ గాని మిగిలిపోతారు అన్నది చూడాల్సింది. కానీ ఆమె రాజకీయ అరంగేయటంపై ఎవరు అడిగినా చూద్దాంలే అనే సమాధానమే మధుప్రియ నుంచి వస్తున్నట్లుగా తెలుస్తుంది. కాబట్టి మధుప్రియ రాజకీయాల్లోకి వస్తారా.. రారా..? అన్నది కొద్ది రోజుల్లో ఆమె ద్వారానే తెలిసే అవకాశం ఉంది.

# చిన్నారిని చంపింది చిరుతే

**జయభేరి, తిరుమల, ఆగస్టు 12,**



తిరుమల నడకదారిలో చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయిన లక్షిత మృత దేహానికి పోస్టుమార్టం పూర్తయ్యింది. లక్షిత మృతికి చిరుతే కారణం తేల్చారు ఫోరెన్సిక్ నిపుణులు. చిరుతే దాడి చేసినట్లు పోలీసులకకు స్పష్టం చేశారు ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ నిపుణులు. లక్షితను చిరుత చంపి తిన్నట్లు నిర్ధారించారు. తల భాగంపై అటాక్ చేసిన చిరుత.. ఆ తల భాగాన్ని తినేసినట్లు తెలిపారు. ఇక పోస్టుమార్టం అనంతరం అనంతరం లక్షిత మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీ నుంచి నెల్లూరుకు తరలించారు. కాగా, లక్షిత మృతితో ఇటు కుటుంబంలో, అటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రుయా ఆస్పత్రిలో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. టీటీడీ, ఫారెస్ట్ అధికారుల తీరును తప్పుపట్టారు లక్షిత తల్లి. వన్య మృగాలు వరుసగా దాడులు చేస్తుంటే.. మెట్ల మార్గాన్ని ఎందుకు మూసివేయడం లేదని ప్రశ్నించారు. భక్తుల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని లక్షిత తల్లి కన్నీరుమున్నీరయ్యింది. తమ బిడ్డ మృతికి అధికారుల తీరే కారణమని ఆరోపించారు బాధిత కుటుంబ సభ్యులు. భద్రతా చర్యలు తీసుకుని ఉంటే తమ బిడ్డ ప్రాణాలు పోయేవి కాదు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఇక చిన్నారి లక్షిత తిరిగి రాదని తెలిసి పుట్టెడు దుఖంతో గుండెలవిసేలా రోధిస్తోంది ఆ చిన్నారి తల్లి.టీటీడీ అధికారిక లెక్కల ప్రకారం.. తిరుమల అడవిలో చిరుత పులుల సంఖ్య భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. చిరుతల కదలికలను గుర్తించామని టీటీడీ అధికారులు చెబుతున్నారు. ఇదే విషయమై మూడు రోజుల క్రితమే మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రకటించారు. అంతలోనే లక్షితపై చిరుత ఎటాక్ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఇక ఇలాంటి దాడులను నియంత్రించలేమా? అంటే సాధ్యం కాదంటోంది టీటీడీ. వన్యప్రాణులను కట్టడి చేయలేమని చెప్పేస్తున్నారు టీటీడీ అధికారులు. అది తమ పని కూడా కాందని చేతులు దులిపేసుకుంటున్నారు అధికారులు. ఇక దారికి అటూ ఇటూ గ్రిల్స్ పెట్టడంపై కూడా తర్జన భర్జన పడుతున్నారు అధికారులు. ఇలా చేయడానికి వన్యప్రాణ చట్టాలు అడ్డొస్తున్నాయని ఫారెస్ట్ సిబ్బంది చెబుతున్నారు.తిరుమల నడక మార్గంలో పిల్లలకు భరోసా లేదు. పిల్లలతో నడకమార్గంలో వెళ్తున్న వాళ్లు వెయ్యికళ్లతో వాళ్లను కనిపెట్టుకునే ఉండాలి. లేదంటే లక్షిత తరహాలో ఏమైనా జరగొచ్చు. జూన్ 23న చిరుత దాడి నుంచి కౌశిక తప్పించుకోగలిగాడు. పిల్లిని తరుముకుంటూ వచ్చిన చిరుత.. చేతికి అందిన కౌశిక్‌ను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసింది. వెంటనే స్థానికులు అప్రమత్తం కావడంతో బతికి బయటపడ్డాడు. కానీ ఇప్పుడు లక్షిత కథ వేరు. పెద్దలు బిస్కెట్లు కొనేందుకు అలా షాప్‌కి వెళ్లారో లేదో ఇలా ఓ వన్యమృగం నోటకరుచుకువెళ్లిపోయింది. అడవిలోకి లాక్కెళ్లి తలభాగం తినేసింది. ఇప్పటి వరకు అది చిరుతా? ఎలుగుబంటా? అనే సందేహం ఉండగా.. ఫోరెన్సిక్ నిపుణులు మాత్రం లక్షితపై అటాక్ చేసింది చిరుతపులే అని తేల్చారు. కుటుంబానికి అండగా ఉంటాం. తిరుమల శ్రీనివాసుడి దర్శనానికి వెళ్తున్న లక్షితను చిరుత ఎత్తుకెళ్లి చంపేసింది.

శుక్రవారం రాత్రి ఘటన జరిగితే శనివారం ఉదయం పాప మృతి దేహం లభించింది. చిరుత దాడిలో ఆరేళ్ల చిన్నారు మృతి చెందిందని తెలుసుకున్న వారంతా అయ్యో పాపం అనుకున్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని కూడా సూచనలు చేశారు. తమ ఇంటి బిడ్డను కోల్పోయిన లక్షిత తల్లిదండ్రులు కూడా బోరున విలపిస్తున్నారు. ఈ చిన్నారి మృతిపై వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తన నియోజకవర్గం నుంచి వెళ్లిన భక్తులు జరిగిన విషయంపై విచారం వ్యక్తం చేస్తూనే అనేక అనుమానాలు లేవనెత్తారు. ఈ ఘటనలో లక్షిత తల్లిదండ్రులపై అనుమానంగా ఉందన్నారు.

పోలీసులు వారిని లోతుగా దర్యాప్తు చేయాలనిసూచన చేశారు ప్రసన్న. ఇది ఆడపిల్లకు సంబంధించిన అంశమని అందుకే విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చిన్నారి మృతిపై టీటీడీ ఛైర్మన్‌తో మాట్లాడినట్టు ప్రసన్న తెలిపారు. చాలా విచారం వ్యక్తం చేశారని.. ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేయిస్తున్నట్టు కూడా చెప్పారని తెలిపారు. పేరెంట్స్‌ను కూడా విచారించాలని తాను చెప్పినట్టు పేర్కొన్నారు. బాలిక ఫ్యామిలీకి ఆర్థిక సాయం టీటీడీ చేయబోతుందని తెలిపారు ప్రసన్న. రుయా ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన తర్వాత లక్షిత డెడ్‌బాడీని నెల్లూరుజిల్లాలోని స్వస్థలానికి తరలించారు. చెంగుచెంగున లేడి పిల్లలా ఎగురుతూ కళ్లెదుటే మెట్లు ఎక్కిన చిన్నారి ఇలా కనిపించే సరికి దినేశ్ ఫ్యామిలి షాక్ తింది. వారి రోధనలకు అంతు లేకుండా పోయింది. తల్లిదండ్రులతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు ఏడుపు అక్కడి వారందరనీ కంట తడి పెట్టించింది.

# కాంగ్రెస్ లో గెలుపు ధీమా

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12 :**



రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో బిజీ అవుతున్నాయి. ఇదే సమయంలో గతంలో జరిగిన తప్పులను సమీక్షించుకుంటున్నాయి. ఈ విషయానికొస్తే... కాంగ్రెస్ పార్టీ ఓ అసెంబ్లీ సీటు విషయంలో సీరియస్ గా ఆలోచిస్తోంది. త్వరలోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే... ఇప్పటికే ఎన్నికల మూడ్ లోకి వెళ్లిన పార్టీలన్నీ ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో తీసుకున్న నిర్ణయాల కారణంగా... ప్రధాన పార్టీలు చేజేతులా సీట్లను కోల్పోయాయి. ఈ విషయానికొస్తే రంగారెడ్డి జిల్లాలోని ఓ అసెంబ్లీ సీటు విషయంలో మాత్రం కాంగ్రెస్ ఏకంగా రెండుసార్లు బోల్తాపడిపోయింది. ఫలితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం...ఆ సీటులో పక్కాగా హస్తం జెండాను ఎగరవేయాలని గట్టిగా భావిస్తోంది. మరోవైపు అధికార పార్టీ కూడా... మరోసారి గెలవాలని భావిస్తుండగా... కమలం పార్టీ కూడా బలమైన అభ్యర్థిని దింపాలని చూస్తోంది. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది. ఇబ్రహీంపట్నం..... ఇది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం. భువనగిరి పార్లమెంట్ సీటు పరిధిలో ఉంటుంది. గత చరిత్ర చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఈ సీటు కంచుకోటగా ఉండేది. ఆ తర్వాత కామ్రేడ్లకు అడ్డాగా మారింది. పొత్తులు, రాజకీయ పరిస్థితులతో ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. ఓ రకంగా చెప్పాలంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం... తెలుగుదేశం పార్టీ అడ్డాగా మారింది. ఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇక్కడ టీడీపీ జెండానే ఎగిరింది. అయితే టీడీపీ నుంచి గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి... బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బరిలో ఉండి... మరోసారి గెలిచి ఇదే సీటు నుంచి హ్యాట్రిక్ విజయం అందుకున్నారు. నిజానికి ఈ సీటును 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉన్నప్పటికీ.. చేజార్చుకుంది. అభ్యర్థి ఎంపిక విషయంపై స్పష్టమైన విధానం లేకపోవటమే ఇందుకు కారణమైంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున క్యామ మల్లేశ్ బరిలో నిలిచారు. టీడీపీ తరపున మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బీఆర్ఎస్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉన్నారు. అయితే నిజానికి టికెట్ కోసం కాంగ్రెస్ నేత మల్ రెడ్డి రంగారెడ్డి గట్టిగా పోటీ పడ్డారు. కానీ నియోజకవర్గంలో బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో... బీసీ సామాజికవర్గానికి చెందిన క్యామ మల్లేశ్ కు టికెట్ దక్కింది. అయితే ఈయనకు మల్ రెడ్డి రంగారెడ్డి వర్గం మద్దతుగా నిలవలేదు. టికెట్ దక్కకపోవటంతో మల్ రెడ్డి కూడా ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోలేదు. పైగా తన సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డిని స్వతంత్ర అభ్యర్థిగా నిలిపారు. దీంతో కాంగ్రెస్ ఇంటిపోరు రచ్చకెక్కినట్లు అయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న క్యామ మల్లేశ్ కు 36,865 ఓట్లు దక్కగా... స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న మల్ రెడ్డి రంగారెడ్డికి 37341 ఓట్లు రాగా... సెకండ్ ప్లేస్ లో నిలిచారు. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మంచిరెడ్డికి... 48,397 ఓట్లు రావటంతో... పది వేలకు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలోని నేతలు... ఒకే తాటిపైకి వచ్చి పని చేస్తే.... ఫలితం మరోలా ఉండేదని ఇప్పటికి చాలా మంది అభిప్రాయపడుతుంటారు.2014 ఎన్నికల్లో చేజేతులా సీటును వదులుకోగా... ఇక 2018 ఎన్నికల్లో మరో పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పొత్తు పెట్టుకోవటంతో ఇబ్రహీంపట్నం సీటును టీడీపీ తీసుకుంది. ఈ సీటుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి... ఆగ్రహానికి లోనయ్యారు.పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.... బీఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పోటీ చేయగా... కాంగ్రెస్, టీడీపీ కూటమి అభ్యర్థిగా సామ రంగారెడ్డి రేసులో నిలిచారు. అయితే మంచిరెడ్డికి 72,581 ఓట్లు రాగా... బీఎస్పీ నుంచి బరిలో ఉన్న మల్ రెడ్డి గట్టి పోటీనిచ్చారు. 72,205 ఓట్లు సాధించగా... కేవలం 376 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కూటమి అభ్యర్థిగా ఉన్న సామ రంగారెడ్డికి 18వేల ఓట్లు వచ్చాయి. నిజానికి మల్ రెడ్డి... కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తే... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచే అవకాశం ఉండేది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ 2014, 2018 ఎన్నికల్లో సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు అయింది.గడిచిన రెండు ఎన్నికల్లో స్వయం తప్పిదాలతో గెలిచే సీటును వదులుకున్న కాంగ్రెస్... ఈసారి మాత్రం పక్కాగా అడుగులు వేస్తోంది. మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో గట్టిగా తిరుగుతున్నారు. ఈసారి విజయం తనదేనన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. దాదాపు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనే పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈసారి బీజేపీ నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బరిలో ఉండే ఛాన్స్ ఉంది. ఇక్కడ బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో.... ఆయనకు కలిసొచ్చే అంశంగా ఉంది. ఇదే జరిగితే.... త్రిముఖ పోటీ తప్పేలా లేదు.

# నా కూతురిని అల్లుడే చంపాడు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12**

ఈ మధ్యకాలంలో వివాహిత ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి..పెళ్లి అయిన కొద్ది రోజులకే.. అత్తింటి వేధింపులు భరించలేక అటు తల్లిదండ్రులకు విషయాలను చెప్పుకోలేక మధ్యలోనే అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు మహిళలు. కారణాలు ఏవైనా చావు ఒకటే మార్గంగా భావించిన కొంతమంది మహిళలు కానరాని లోకాలకు వెళ్ళిపోతున్నారు దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తీరని విషాదంలో మునిగిపోతున్నారు. మళ్ళీ హైదరాబాద్ లో దారుణ ఘటన చోటు చేసుకుంది.అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత అనుమానస్పదంగా మృతి చెందింది. వివాహిత మృతికి అత్తింటి వేధింపులే కారణమని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంది ముసలైగుడాలో ఈ ఘటన చోటుచేసుకుంది. మూడు సంవత్సరాల క్రితం సన్ సిటీకి చెందిన హారతిని నంది ముసలిగుడాకు చెందిన సంతోష్ రెడ్డి తో వివాహం జరిగింది. ఈ దంపతులకు సంవత్సరన్నర పాప కూడా ఉంది. గత కొద్ది రోజుల నుంచి భర్త సంతోష్ తో పాటు అత్తమామల తో హారతి కి గొడవలు జరుగుతున్నాయి ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో హారతి ఇరు కుటుంబ సభ్యులు అల్లుడు ఫ్యామిలీతో మాట్లాడి.. గొడవ సర్దుమనిగేలా చేశారు. తరచూ భర్త సంతోష్‌రెడ్డి, అత్తమామలు తనను వేధింపులు గురి చేస్తున్నారని తల్లిదండ్రులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే గురువారం సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు సన్ సిటీ లో నివసిస్తున్న హారతి తల్లిదండ్రులకు ఫోన్ చేసి కూతురు ఆరోగ్యం బాలేదని చెప్పారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు హడావుడిగా హారతిని చూసేందుకు నంది ముసలై కూడా కు చేరుకున్నారు. అక్కడికి చేరుకునేసరికే హారతి మంచం పై పడుకొని మిగతా జీవిగా ఉంది. కన్న కూతురు మృతదేహాన్ని చూసిన ఆమె తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ బిడ్డను హత్య చేశారని ముమ్మాటికి ఇది సంతోష్ రెడ్డి అత్తమామల వేధింపులే కారణమని హారతి కుటుంబ సభ్యులు బోరున విలిపిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దుబ్బాకలో మారుతున్న సమీకరణాలు

**జయభేరి, మెదక్, ఆగస్టు 12,**

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దుబ్బాక రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అధికార పార్టీలోనే టికెట్ కోసం వర్గ పోరు మొదలయిందట. మొన్నటి వరకు సైలెంట్‌గా ఉన్న సోలిపేట వర్గం హఠాత్తుగా మళ్లీ తెర మీదకు రావడంతో దుబ్బాక బీఆర్ఎస్ పార్టీలో అలజడి మొదలైందట. అసలు దుబ్బాక బీఆర్ఎస్‌లో ఏం జరుగుతోంది. తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే.. ఎప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వల్ల హాట్ టాపిక్ గా ఉండే ఈ నియోజకవర్గం.. తాజాగా బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య నెలకొన్న వర్గపోరుతో మళ్ళీ రాజకీయం హాట్ హాట్ గా మారింది. 2020లో దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో అప్పటి టిఆర్ఎస్ పార్టీ తరపున సోలిపేట రామలింగ రెడ్డి సతీమణి సోలిపేట సుజాతకు టికెట్ ఇచ్చింది అధిష్టానం. అయితే ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ చేతిలో సోలిపేట సుజాత ఓటమి పాలయ్యారు.ఇక అప్పటి నుంచి సోలిపేట కుటుంబం చాలా సైలెంట్‌గా ఉంది. వచ్చే ఎన్నికల్లో ఈ కుటుంబానికి టికెట్ రాదు అని ఆ సమయంలో బాగా చర్చ జరిగింది. అయిన కూడా సోలిపేట కుటుంబం ఎక్కడ కూడా ఆ విషయం పై పెదవి విప్పలేదు. అయితే తాజాగా శుక్రవారం సోలిపేట రామలింగర రెడ్డి భార్య.. సుజాత, ఆమె కొడుకు సతీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని కొంతమంది కార్యకర్తలతో రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఈ సమావేశనికి హాజరైన కార్యకర్తలు అందరు వచ్చే ఎన్నికల్లో దుబ్బాక బీఆర్ఎస్ టికెట్ మళ్ళీ సోలిపేట కుటుంబానికే ఇవ్వాలని డిమాండ్ చేశారని సమాచారం.సోలిపేట కుటుంబానికి కాకుండా వేరే వాళ్ళకు ఇస్తే బాగుండదు అని అల్టిమేట్ గా డిసైడ్ అయ్యారని సమాచారం. ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉన్న సోలిపేట కుటుంబం ఇప్పుడు ఈ రహస్య సమావేశాలు నిర్వహించడం టికెట్ కావాలని అడగడం ఏంటో బీఆర్ఎస్ పార్టీ నేతలకు అర్థం కావడం లేదని సమాచారం. మరో వైపు 2020 దుబ్బాక ఉపఎన్నికల్లో టిఆర్ఎస్ ఓటమి తర్వాత, ప్రస్తుత మెదక్ ఎంపీ కొత్త ప్రభకర్ రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే దుబ్బాక ఎమ్మెల్యే టికెట్ కొత్త ప్రభకర్ రెడ్డికే కన్ఫామ్ అయిపోయిందని జోరుగా ప్రచారం జరుగుతోంది. కొత్త ప్రభాకర్‌రెడ్డి మెదక్ ఎంపిగా, రెండుసార్లు భారీ మెజార్టీతో గెలిచారు. తన స్వగ్రామం దుబ్బాక మండలం పోతారం 2014కు ముందు దుబ్బాక అసెంబ్లీ టిక్కెటే టార్గెట్‌గా పని చేశారు. అయితే అప్పటికే అక్కడ ఉన్న మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి కారణంగా చివరి క్షణంలో అవకాశం చేజారింది. 2014లో గజ్వేల్ ఎమ్మెల్యేగా, మెదక్ ఎంపిగా సీఎం కేసీఆర్ పోటీ చేశారు. ఆ తరువాత మెదక్ ఎంపీ స్థానానికి రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి నిలబడి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2018లోనూ అసెంబ్లీ వైపు చూసినా అవకాశం దక్కలేదు. 2019లో మరోసారి ఎంపీగా విజయం సాధించారు. దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్న రామలింగా రెడ్డి మృతితో వచ్చిన ఉప ఎన్నికల్లో రామలింగారెడ్డి సతీమణి సుజాతకు టిక్కెట్ ఇచ్చింది పార్టీ అధిష్టానం. ఆమె ఓటమిపాలు కాగా బీజేపీ నుంచి రఘునందన్‌రావు విజయం సాధించారు. అప్పటి నుండి పార్టీ అధిష్టానం దుబ్బాక నియోజకవర్గం పై ఫుల్ ఫోకస్ పెట్టింది.. అప్పటి నుంచి దుబ్బాకపై ఫుల్ ఫోకస్ పెట్టాలని ప్రభాకర్‌కు పార్టీ సూచించిందని టాక్. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమైనా, అభివృద్ధి కార్యక్రమమైనా కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకలోనే కనిపిస్తున్నారు. ఇప్పటికే దుబ్బాక నియోజకవర్గంలో ఆయనకంటూ ఓ ప్రత్యేక వర్గంను కూడా ఏర్పాటు చేసుకున్నారి పొలిటిక్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఆయన వర్గాన్ని బలోపేతం చేస్తూ నాయకులందరినీ కలుపుకునిపోయే పనిలో పడ్డారట ఎంపీ కొత్త ప్రభాకర్. దీనికి తోడు 2014కు ముందు తనకు సహకరించిన వారందిరినీ మళ్లీ యాక్టివ్ చేస్తున్నారని సమాచారం. అయితే ఇప్పుడు కొత్తగా మళ్ళీ సోలిపేట కుటుంబం కార్యకర్తల తో, రహస్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం, అందులో కొంతమంది కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో దుబ్బాక టికెట్ సోలిపేట కుటుంబంకే ఇవ్వాలని అనడంతో, దుబ్బాక బీఆర్ఎస్ లో ఒక అలజడి మొదలైందని వార్తలు వస్తున్నాయి. అంతా ప్రశాంతంగా సాగుతుంది అనుకుంటున్న తరుణంలో మళ్లీ టికెట్ కోసం సోలిపేట కుటుంబం వ్యూహాలు రచిస్తుండడంతో, కన్ఫ్యూజన్ కు గురవుతున్నారట కొంతమంది టిఆర్ఎస్ నేతలు. అయితే మొదటి నుండి కూడా సోలిపేట కుటుంబానికి,కొత్త ప్రభకర్ రెడ్డికి మధ్య కొంత గ్యాప్‌ఉందని సమాచారం. ఈ రహస్య సమావేశం కూడా వీళ్ళే పెట్టారా. లేదంటే సోలిపేట కుటుంబం వెనుక ఎవరైనా ఉండి ఈ ఎపిసోడ్ నడిపిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దుబ్బాక అధికార పార్టీలో వర్గపోరు రాజకీయాలు ఇలాగే కొనసాగితే అధికార పార్టీకి ఇబ్బందులు తప్పవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# తిరగబడదాం! తరిమి కొడదాం!!

**జయభేరి, మేడ్చల్ :**

టిపిసిసి ఆధ్వర్యంలో గాంధీ ఐడియాలజీ సెంటర్లో నిర్వహించిన ప్రజాకోర్టులో ఏఐసీసీ ఇంఛార్జ్ సెక్రటరీ మాణిక్ రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, సియల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క. బూటకపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేసిన బి ఆర్ యస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి కే సి ఆర్ పై ప్రొఫెసర్ కంచె ఐలయ్య న్యాయమూర్తిగా ప్రజా కోర్టు నిర్వహించాలి. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రాజెక్టులు పేరిట జరిగిన అవినీతి, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, గిరిజన, మైనారిటీలకు రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల ప్రశ్నాపత్రాల లీకేజీ, తెలంగాణ అమరవీరుల కుటుంబాలను గాలికి వదిలేయడం, వంటి వంటివాటిపై బి ఆర్ యస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కే సి ఆర్ చేసిన మోసాలను ప్రజాకోర్టులో ఎండగట్టిన కాంగ్రెస్ పార్టీ. బి ఆర్ యస్, బిజెపి ప్రభుత్వాలపై తోడు దొంగలు పేరుతో గోడపత్రికను (వాల్ పోస్టర్) ఆవిష్కరించిన టిపిసిసి... ఈ మోసాలపై చార్జిషీట్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ... తిరగబడదాం! తరిమికొడదాం!! నినాదాంతో రాష్ట్రంలో బి ఆర్ యస్ ప్రభుత్వంపై ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ. రానున్న రోజుల్లో సుమారు 12,000 గ్రామాలలో, 3 వేలకు పైగా డివిజన్ లలో ప్రచారాన్ని హోరెత్తించనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ప్రజాకోర్టు నిర్వహించి బి ఆర్ యస్ ఎమ్మెల్యే లపై ఛార్జ్ షీట్ లు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని సుమారు 75 లక్షల కుటుంబాలను కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విడుదల చేసిన ఛార్జ్ షీట్ లను, పోస్ట్ కార్డులను పంపిణీ చేయనున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ప్రజా సమస్యలపై స్పందించే వారికోసం 7661899899 నంబరు కు మిస్డ్ కాల్ ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంఛార్జ్ సెక్రటరీలు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు కలసి హాజరైన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.







## యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు ఉదయ్ రాజ్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన నాగిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవల నియమింపబడిన బొడిగే ఉదయ్ రాజ్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు.

# చిలుకానగర్ డివిజన్లో కుమ్మరి గ్రేవ్ యార్డ్ శంకుస్థాపన

### చిల్కానగర్ డివిజన్ లో వైకుంఠధామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు - ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ బన్నాల



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి సామాజిక వర్గం వైకుంఠధామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులను ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కుమ్మరి సంఘం పెద్దలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠ ధామలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. చిల్కానగర్ డివిజన్లోని అన్ని వైకుంఠధామాలలో మౌలిక సదుపాయాల ప్రత్యేక నిధులు కేటాయింపుకు సహకరిస్తున్న హైదరాబాద్ నగర్ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ధన్యవాదాలు తెలియజేశారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైతే మరిన్ని నిధులు తీసుకువస్తానని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల్ల కొండల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు, ప్రధానకార్యదర్శి కొక్కొండ జగన్, పండ్ల కిషన్ గౌడ్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, యాదగిరి, సదానంద చారి, ఎండి షఫీ, ముద్దం శ్రీనివాస్, సుందర్, ఫోటోబాలు, M రామచందర్, ఎండి అనీఫ్, రమేష్, ఇస్మాయిల్, శ్యామ్, మహిళా నాయకురాలు, సైన్యాజ్ బేగం, కుమ్మరి సంఘం గుమిడేల్లి మల్లేష్, యాదయ్య, భాస్కర్, పెంటయ్య, నర్సింగ్ రావు, బ్రహ్మయ్య, బిక్షపతి, నర్సింహ, పొట్లూరి రమేష్, వెంకటేష్ తదితరుల పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ మృతదేహానికి జాతీయ జండా



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12,**


హైదరాబాద్ లోని పాతబస్తీ చంద్రాయణగుట్ట బార్కాస్కు చెందిన పేరు మోసిన రౌడీ షీటర్ షేక్ సయీద్ బావజీర్ మజ్లీస్ పార్టీ లో కొంతకాలం క్రితం వరకు కార్యకర్తగా చురుకుగా పనిచేసేవాడు. బండ్లగూడ సమీపంలోని ఓ భవనంలో ఒక రూమ్ ను అద్దెకు తీసుకుని ఓ యూ ట్యూబ్ వెబ్ సైట్ ను నిర్వహిస్తున్నాడు. జల్పల్లి మున్సిపాలిటీకి చెందిన పలు సమస్యలపై సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతూ ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నాడు. పలు పార్టీల ప్రముఖ నేతలను ఉద్దేశించి విమర్శలు చేసేవాడు. ఈ నేపథ్యంలోనే తనకు ప్రాణ హాని ఉందంటూ పలు పోలీస్ స్టేషన్ లో పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేశాడు. అయితే చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రాష్ట్ర హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లాడు.పేరు మోసిన రౌడీ షీటర్ షేక్ సయీద్ బావజీర్ వెంట భవానీనగర్ కు చెందిన రౌడీషీటర్ అహ్మద్ బిన్ హజబ్ తిరిగేవాడు. అహ్మద్ బిన్ హజబ్ సోదరి వివాహానికి కూడా షేక్ సయీద్ బావజీర్ ఆర్థిక సహాయం చేశాడు. షేక్ సయీద్ బావజీర్ కు అహ్మద్ బిన్ హజబ్కు మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఎక్కడ వెళ్లిన ఇద్దరు కలిసే తిరిగేవారు. ఉన్నట్టుండి గురువారం అర్ధ రాత్రి తన కార్యాలయం వద్ద ఉన్న షేక్ సయీద్ బావజీర్ పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న బండ్లగూడ పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. బావజీర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. చాలా కాలం నుంచి స్వలింగ సంపర్కం మోజులో పడ్డ రౌడీ షీటర్ బావజీర్ తన వద్దకు యువకులు తీసుకురావాలని అహ్మద్ బిన్ హజబ్ ను పదేపదే ఒత్తిడి చేసేవాడు. తీవ్ర ఒత్తిడి.. అతని బెదిరింపులు భరించలేక కొంతమంది యువకులను హోమో సెక్స్ కోసం హజబ్ బావజీర్కు దగ్గర పంపించినట్లు సమాచారం. గురువారం రాత్రి కూడా మరో మారు బావజీర్ యువకులను తన వద్దకు పంపాలని బెదిరించాడు. దానికి ఒప్పుకోక పోవడంతో నువ్వే రావాలని రౌడీ షీటర్ బావజీర్ హజబ్పై తీవ్ర ఒత్తిడి చేశాడు. దీంతో తనకు అతనితో ప్రాణ హాని ఉందని భావించిన హజబ్ అదే కత్తితో బావజీర్పై తీవ్రంగా దాడిచేసినట్లు తెలిసింది. పాత బస్తి సంచలనం సృష్టించిన ఈ కేసులో ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే పాత బస్తి వాసులు రౌడీ షీటర్ మృతదేహానికి జాతీయ జండా చుట్టి నివాళులు అర్పించారు. దీంతో జాతీయ జెండాకు అవమానం జరిగిందంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య జలజగడం

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12,**

తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ జల జగడాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నాగార్జున సాగర్ లోని కృష్ణ జలాల కేంద్రంగా మరోసారి రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం తలెత్తింది. సాగర్ జలాల వాడకం విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటున్నాయి. ఎగువ కృష్ణా పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాలకు కృష్ణ బేసిన్ లోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాలకు భారీగా వరద రావడంతో పూర్తిస్థాయికి చేరుకున్నాయి. కానీ శ్రీశైలంకు కొంత నీరు వచ్చి చేరింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం లేదు. దీంతో నాగార్జునసాగర్ జలాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.గతేడాది తాము వినియోగించుకోకుండా నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో పొదుపు చేసిన 18 టీఎంసీల నీళ్లు ఉన్నాయని, ఈ నీళ్లను వినియోగంపై తమకే హక్కు ఉందని తెలంగాణ చెబుతోంది. ఈ నీటిని క్యారీ ఓవర్ కింద తాము ఈ నీటి సంవత్సరం 202324లో తొలి సీజన్లో తాగు, సాగునీటి అవసరాలకు వాటిని వినియోగించుకుంటామని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ సి. కృష్ణా బోర్డు చైర్మన్కు లేఖ రాశారు. కృష్ణా జలాలకు సంబంధించి గత ఏడాది నిల్వను ఇప్పుడు వినియోగించుకుంటున్నందున దీన్ని ఈ ఏడాది కోటా కింద పరిగణించవద్దని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ18 టీఎంసీలను వాడుకోవడం ద్వారా ఏపి నీటి హక్కులకు ఎలాంటి భంగం కలగదని తెలంగాణ నీటి పారుదల అధికారులు లేఖలో పేర్కొన్నారు. తాము వాడుకోకుండా పొదుపు చేసిన కృష్ణా జలాలను నిల్వ చేసుకోవడానికి తమకు ప్రత్యేకంగా ఆఫ్లైన్ జలాశయాలు లేకపోవడంతో 202324 నీటి సంవత్సరానికి సంబంధించిన తాగు, సాగునీటి అవసరాల కోసం ఉమ్మడి జలాశయం సాగర్లోనే నిల్వ చేసుకోవాల్సి వచ్చిందని తెలిపింది.గతేడాది ఏపీకి కేటాయించిన నీటి వాటాకు మించి 51.745 టీఎంసీల కృష్ణా జలాలను వినియోగించిందని తెలంగాణ సర్కార్ ఆరోపించింది. సాగర్ కుడి కాల్వ కింద వార్షిక తాగునీటి అవసరాలు 2.84 టీఎంసీలుమాత్రమే కృష్ణా రివర్ బోర్డు కేటాయించిందని, తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ లోని 5 టీఎంసీల నీళ్లను కేటాయించాలని గత నెలలో ఏపీ కోరడం పట్ల లేఖలో తెలంగాణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. 2022 23లో 205 టీఎంసీలను, 34:66 నిష్పత్తిలో 51 టీఎంసీలను ఏపీ ఎక్కువగా వాడుకుందని తెలంగాణ అధికారులు చెబుతున్నారు. అదనంగా వినియోగించుకున్న 51టీఎంసీలను ఈ సంవత్సరపు ఏపీ నీటి కోటా నుంచి మినహాయించాలని బోర్డును తెలంగాణ డిమాండ్ చేస్తోంది. తెలంగాణ, ఏపీలకు ఆగస్టు, సెప్టెంబరులకు నీటిని కేటాయించేందుకు ఈ 21న హైదరాబాద్లో త్రిసభ్య కమిటీ సమావేశాన్ని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తోంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ లలో ఉన్న నీటి నిల్వలు, వినియోగంపై త్రిమెన్ కమిటీ చర్చించనుంది. శ్రీశైలం నుంచి ఆగస్టు చివరి వరకు తాగు, సాగు నీటి అవసరాలకు 16 టీఎంసీలను కేటాయించాలంటూ ఏపీ.. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు ఇండెంట్ పెట్టింది. మొత్తానికి మరోసారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సాగుతున్న జల జగడం ఎటు దారి దారితీస్తుందో చూడాలి.

# టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12,**

హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో చదువుకున్నందుకు తనకు చాలా గర్వంగా ఉంటుందని.. విదేశాలకు వెళ్లినప్పుడు నిజాం కాలేజీలో చదువుకున్నట్లు గొప్పగా చెబుతానని మంత్రి కేటీఆర్ అన్నారు. 1993 నుంచి 96 వరకు నిజాం కాలేజీలో చదువుకున్నట్లు చెప్పుకొచ్చారు. నిజాం కాలేజీ పరిసరాలకు వచ్చిన ప్రతిసారీ విద్యార్థి జీవిత జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయన్నారు. నిజాం కాలేజీకి గొప్ప పేరు ఉందని అన్నారు. నిజాం కాలేజీలో బాయ్స్ హాస్టల్, న్యూ కాలేజీ బ్లాక్ కు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీతో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం నిజాం కాలేజీ గురించి, విద్యార్థి దశలో తన అనుభవాల గురించి చెప్పుకొచ్చారు. విశ్వవిద్యాలయాల పరంగా తెలంగాణకు 4వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందని.. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఓయూ ఉపకులపతి రవీందర్ కూడా ఉస్మానియా వర్సిటీ అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా ప్రారంభించిన కార్యక్రమం బాగుందని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ టీశాట్ తో కలిసి ఉస్మానియా టీవీ ఏర్పాటు చేయడం మంచి ఆలోచనగా ప్రశంసించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యను మరింత మందికి చేరువ చేసేలా ప్రయత్నం చేయడం హర్షించదగిన విషయంగా చెప్పారు. తెలంగాణ ప్రాంతానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వనని గత ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి.. నిజాం కాలేజీకి ఎలాంటి నిధులు ఇవ్వలేదని విమర్శలు చేశారు. పూర్వ విద్యార్థి అయి ఉండి కూడా కిరణ్ కుమార్ రెడ్డి నిజాం కాలేజీకి నిధులు ఇవ్వలేదన్నారు. గతంలో ఈ కళాశాలలో డిగ్రీ చదువుతున్న బాలికలకు హాస్టల్ లేకపోవడంతో.. దానిని వెంటనే నిర్మించుకుని ప్రారంభించుకున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. విద్యాశాఖకు కేటాయించిన నిధులకు అదనంగా.. పురపాలక శాఖలోని హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని రూ. 40.75 కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు బాయ్స్ హాస్టల్ తో పాటు అదనపు తరగతి గదులను నిర్మించుకోనున్నట్లు తెలిపారు. వచ్చే 15 నెలల్లో భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలేజీ గ్రౌండ్ కు ఇబ్బంది రాకుండా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను మంత్రి కేటీఆర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం విద్యాశాఖకు కేటాయించిన నిధులతో పాటు అదనంగా హెచ్ఎండీఏ నిధులు కూడా ఇచ్చినందుకు మంత్రి కేటీఆర్ కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. తొలిసారిగా నిజాం కాలేజీ డిగ్రీ విద్యార్థులకు కూడా హాస్టల్ వసతి కల్పించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ విద్యాశాఖపై ప్రత్యేకంగా దృష్టి సారించారని, వర్సిటీల కోసం 500 కోట్లు కేటాయించారని వెల్లడించారు. గురుకులాల్లో అమ్మాయిల సంఖ్య పెరిగిందని అన్నారు. కల్యాణ లక్ష్మీ డబ్బులను కొంత మంది అమ్మాయిలు ఉన్నత చదువుల కోసం వాడుకుంటున్నారని తెలిపారు.

# సెప్టెంబర్ 1న పాటిగడ్డ మల్టీ ఫర్పస్ హాల్ ప్రారంభం

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్ :**

బేగంపేట లోని పాటిగడ్డలో 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మల్టి ఫర్పస్ ఫంక్షన్ హాల్ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల కోసమే మల్టి పర్ఫస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నాం. పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్ ల నిర్వహణ కోసం ప్రయివేట్ హాల్స్ కు లక్షల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి వుంది. పేదలకు మేలు చేయాలనే ఆలోచనతోనే మల్టి ఫర్పస్ హాల్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# దరఖాస్తులు సరే

## మైండ్ గేమ్ తో గులాబీ దళం

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12 :**

ప్రభుత్వం వద్ద మీ దరఖాస్తు ఉంది. ఎప్పటికైనా పరిష్కారం అవుతుందనే నమ్మకం ఉంది. ఆ దరఖాస్తు క్లియర్ అయితే లక్షల సాయం వస్తుంది. అంత కంటే ఇంకేం కావాలి ? ప్రభుత్వానికి మళ్లీ ఓటేయడానికి. ఇంత కంటే ఓటర్ ను ఎమోషనల్ చేసే ఆయుధం ఏమి ఉంటుంది ? వారి ద్గగర నుంచి తీసుకునే ఒక్క దరఖాస్తే ఓట్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పుడు తెలంగాణ సీఎం కేసీఆర్ అదే ఎమోషనల్ రాజకీయం చేస్తున్నారు. ఎంతగా అంటే.. కనీసం ముప్పై శాతం కుటుంబాల నుంచి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారు. మళ్లీ ఈ ప్రభుత్వం వస్తేనే అందరికీ సాయం అందుతుందన్న అభిప్రాయం కల్పిస్తున్నారు. ఆ సాయం ఆషామాషీగా వందల్లో..వేలల్లో కాదు.. లక్షల్లో ఉంటుందని ఆశ కల్పిస్తున్నారు. రాజకీయం ఎలా చేయాలో కేసీఆర్‌కు బాగా తెలుసు. ఓటర్లను ఎలా ట్యూన్ చేయాలో ఆయనకు ఇంకా బాగా తెలుసని రాజకీయవర్గాలు విశ్లేషిస్తూ ఉంటాయి. కేసీఆర్ ఇప్పుడు స్కీములతో రాజకీయ విన్యాసాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపునకు పథకాలనే ఆధారంగా చేసుకుంటున్నారు. అయితే అవి అమలు చేస్తున్న పథకాలు కాదు.. అమలు చేయబోయే పథకాలు. వరుసగా పథకాన్ని ప్రకటించడం.. దరఖాస్తులు తీసుకోవడం కామన్ గా మారిపోయింది. అన్నీ లక్షలు ఇచ్చే పథకాలే. అవి కూడా ఉచితంగా .అందుకే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. అన్నింటినీ కాదనకుండా తీసుకుంటోంది ప్రభుత్వం. స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు రూ. మూడు లక్షలు ఇచ్చే గృహలక్ష్మి పథకాన్ని గత ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. ఈ ఎన్నికలకు ముందు దరఖాస్తులు తీసుకున్నారు. ఏకంగా పదిహేడు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ దళిత బంధు, మైనార్టీ బంధు, బీసీ బంధు సహా అనేక పథకాల అప్లికేషన్లు తీసుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల అప్లికేషన్ల గురించి చెప్పాల్సిన పని లేదు. అంటే ప్రతి కుటుంబాల్లో మూడు కుటుంబాలు ప్రభుత్వం వద్ద పథకం కోసం దరఖాస్తు చేసుకుని.. కేసీఆర్ సర్కార్ ఇచ్చే నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి. కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు పూర్తిగా ఉచితమే. దళిత బంధు కింద ఒక్కో కుటుంబానికి రూ. పది లక్షలు ఇస్తారు. అది పూర్తిగా ఉచితం. ఒక్క రూపాయి కూడా లబ్దిదారు వెనక్కి కట్టాల్సిన పని లేదు. అలాగే బీసీ బంధు, మైనార్టీ బంధు కూడా. ఒక్కో కుటుంబానికి లక్ష ఇస్తారు. అది కూడా అప్పు కాదు. గృహలక్ష్మి కింద రూ. మూడు లక్షలు ఇస్తారు. అంతా ఉచితమే. ఇలాంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న ఎవరికైనా ఆశ మిణుకు మిణుకు ఉంటుంది. ఆ డబ్బులు వస్తే.. అనే ఊహే వారిని గాల్లో విహరింప చేస్తుంది. కానీ అందరికీ ఎన్నికల్లోపు ఇవ్వడం సాధ్యం కాదు. ప్రతి నెలా కొంత మందికి ఇస్తామని ఆర్థిక మంత్రి హరీష్‌రావు చెబుతున్నారు. ఇప్పటికే పథకాలు పంపిణీ ప్రారంభించారు. నియోజకవర్గానికి వంద నుంచి వెయ్యి మంది వరకూ ఎంపిక చేసి ఇస్తున్నారు. ప్రతీ నెలా ఇస్తారు..ఎన్నికలు మరో మూడు నెలల్లో ఉన్నాయి. అంటే.. ఇంకా 90 శాతానికిపైగా మిగిలిపోతారు. మీకేం భయం వద్ద మన సర్కార్ కు ఓటేయండి.. ప్రభుత్వం మూాడో సారి అధికారంలోకి రాగానే ఇచ్చేస్తామంటారు. అప్లికేషన్ ప్రభుత్వం వద్ద పెట్టుకున్న ప్రతి ఒక్కరూ ఓటేయాల్సిందే. ఇదే కేసీఆర్ మాస్టర్ ప్లాన్.పథకాల లబ్దిదారులు ఎంతో ఆశగా ఉంటారు. కొంత మందికి ఇచ్చి తమకు ఇవ్వలేదని.. ఎన్నికల తర్వాత ఇస్తారన్న నమ్మకం లేకపోతే.. వారు రివర్స్ అవుతారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేస్తారు. హైదరాబాద్‌లో భారీ వరదలు వచ్చినప్పుడుప్రతి ఇంటికి పది వేలు ఇస్తామన్నారు. ఇవ్వకుండానే గ్రేటర్ ఎన్నికలు పెట్టారు. ఎన్నికలు అవగానే ఇస్తామన్నారు. కానీ.. ప్రజలు నమ్మలేదు. భారీగా వరదలు వచ్చిన చోట బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారు. ఇలాంటి అపనమ్మకం రిపీటైతే.. పూర్తిగా అంచనాలు తలకిందులు అవుతాయి.

# వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

**జయభేరి, గుంటూరు, ఆగస్టు 12 :**

ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ఆశావహులు పార్టీలు మారడం అత్యంత సహజమైన అంశం. ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంటే నేతల పార్టీల మార్పు భారీగా ఉంటుంది. ఇప్పుడు ఏపీలో కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. ఈ క్రమంలోనే ఈసారి వైసీపీ నుండి భారీగా వలసలు ఉండడం గ్యారంటీగా కనిపిస్తున్నదని రాజకీయ వర్గాలలో గట్టిగా వినిపిస్తుంది. ఒక్కో నియోజకవర్గంలో పడకేసిన అభివృద్ధితో ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తిలో ఉండగా వైసీపీకి గుడ్ బై చెప్పేందుకు సరైన సమయం కోసం చూస్తున్నారని. వైసీపీ నుండి బహిష్కరణకు గురైన నలుగురు ఎమ్మెల్యేలు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో చేరడం ఖరారైనట్లే. ఉమ్మడి నెల్లూరు జిల్లా నుండి ఇప్పటికే సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబును కలవగా నెల్లూరు జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర బాధ్యతలను కూడా చూసుకున్నారు. ఇదే జిల్లాకు చెందిన మరో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా లోకేష్ పాదయాత్రలో పాల్గొనగా.. మేకపాటి ఈసారి టీడీపీ నుండి ఉదయగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే అని కూడా లోకేష్ ప్రకటించారు. మరోవైపు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా టీడీపీ నేతలతో టచ్ లోనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా మరో బహిష్కృత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి కూడా టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఏకంగా గుంటూరు నుండి ఉత్తరాంధ్రకి వెళ్లి మరీ చంద్రబాబును కలిసిన శ్రీదేవి లోకేష్ పాదయాత్ర తన నియోజకవర్గంలోకి వచ్చే సమయానికి తన కార్యాచరణ ప్రకటిస్తానని కూడా చెప్పారు. వైసీపీ ఈ నలుగురు ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు సందర్భంగా ఇంకా ఇటువంటి వారు 56 మంది వరకూ ఉన్నారని పార్టీ వర్గాలలోనే గట్టిగా చర్చ జరిగింది. కచ్చితంగా సంఖ్య ఇదీ అని చెప్పకుండా ప్రభుత్వ ముఖ్య సలహాదారు, సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి కూడా పార్టీలో అసంతృప్తుల గురించి ప్రస్తావించారు. సరే వైసీపీ సస్పెండ్ చేసిన నలుగురి దారి తెలుగుదేశం పార్టీ వైపే అని తేలిపోయింది. ఇక ఇప్పుడు పార్టీలో అసంతృప్తులుగా ఉన్నారని చెబుతున్న మిగిలిన 56 మంది పరిస్థితి ఏమిటన్న ప్రశ్న వైసీపీ వర్గాలలో గట్టిగా వినిపిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈసారి వైసీపీకి భారీ ఝలక్ తప్పేలా లేదు. ఇప్పటికే టీడీపీలో ఉన్న మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నారాయణలతో పాటు ఇప్పుడు సీనియర్లు ఆనం రామనారాయణ రెడ్డి, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా తోడైతే జిల్లాలో వై ఎట్ లీస్ట్ వన్ సీట్ అన్న పరిస్థితి వచ్చినా ఆశ్చర్యం లేదని పరిశీలకులు అంటున్నారు. కావలి నుండి బీద రవిచంద్ర తన సతీమణిని రంగంలోకి దింపనుండడం.. సిటీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ పై అసంతృప్తితో ఇప్పటికే వైసీపీ అధిష్టానం ఆయనను దూరం పెట్టడం అన్నీ వెరసి ఇక్కడ ఈసారి టీడీపీ ఉమ్మడి జిల్లాను క్లీన్ స్వీప్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే పార్టీకి దగ్గరైన ముగ్గురితో పాటు మరో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా టీడీపీతో టచ్ లో ఉన్నట్లు ఇప్పటికే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. గత ఎన్నికల సమయంలో వైసీపీలో చేరిన సిద్దా రాఘవరావు, ఆయన తనయుడు సుధీర్, మరో నేత కదిరి బాబురావు ఇప్పటికే టీడీపీతో టచ్ లోకి వచ్ాచరు. వారు ఇక కండువా కప్పుకోవడమే తరువాయి అంటున్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరు నుండి ఎమ్మెల్యేగా ఉన్న మానుగుంట మహీధర్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉండగా అసలు జిల్లాకే పెద్దన్నయ్య పాత్ర పోషించిన బాలినేని శ్రీనివాసరెడ్డిని పార్టీయే పొమ్మనలేకపోగ బెట్టడంతో ఆయనా ఆంటీ ముట్టనట్లే ఉంటున్నారు. గిద్దలూరు ఆనం రాంబాబుకు అధిష్టానమే టికెట్ ఇచ్చే పరిస్థితి లేకపోగా ఇచ్చినా ఆయన గెలిచే పరిస్థితి లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే చెబుతున్నాయి. చీరాల నుండి ఆమంచి తన సోదరుడిని ఇప్పటికే జనసేనకు పంపగా.. తాను కూడా సరైన సమయం కోసం చూస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. సీనియర్ నేత కరణం బలరాం మళ్ళీ టీడీపీకి దగ్గరయ్యేందుకు పావులు కదుపుతున్నట్లు జిల్లా రాజకీయ వర్గాలలో వినిపిస్తుంది. ఇక, ఉమ్మడి కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాలలో అయితే వైసీపీ నుండి భారీగా వికెట్లు పడడం గ్యారంటీగా కనిపిస్తున్నది. ఇప్పటికే వల్లభనేని వంశీ, మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే లాంటి వారే ఈ మధ్య పత్తా లేకుండా పోగా.. ఉండవల్లి శ్రీదేవి, వసంత కృష్ణ ప్రసాద్ ఇప్పటికే టీడీపీకి టచ్ లో ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రులుగా చేసిన వారితో సహా మరో ఏడెనిమిది మంది వైసీపీ ఎమ్మెల్యేలు పార్టీని వీడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది. ఉత్తరాంధ్ర నుండి కూడా ఈసారి భారీగా వలసలు ఉండే అవకాశం ఉంది. శ్రీవాణి, అప్పల నాయుడు, అప్పల నరసయ్య, వీరభద్రస్వామి, గొల్ల బాబురావు, ఉమా శంకర్ గణేష్ ఇలా చాలా పేర్లు వలసల జాబితాలో వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి అవంతి పార్టీ జంప్ చేసినా ఆశ్చర్యం లేదన్నది ఉత్తరాంధ్ర రాజకీయాలలో ఆసక్తికరంగా వినిపిస్తున్న మాట.

# లూనార్ 25 వర్సెస్ చంద్రయాన్

## ల్యాండింగ్ 12 రోజులు.. 40 రోజులు.. ఖర్చు 2000 కోట్లు.. 500 కోట్లు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12 :**

చంద్రుడిపైన ఇంతవరకు ఎవరూ చేరుకోని దక్షిణ ధృవంపైకి మనం చంద్రయాన్ ప్రయోగం చేపడితే.. అదే చందమామపైకి.. ప్రత్యేకించి మనం గురిపెట్టిన దక్షిణ ధృవంపైకి రాకెట్‌ను ఎక్కుపెట్టింది రష్యన్ స్పేస్ ఏజెన్సీ. దాని పేరే లూనా 25. తెల్లవారు జామున 2 గంటల 10 నిముషాలకు నింగిలోకి ఎగిరిందీ రాకెట్.దక్షిణ ధ్రువంపై చంద్రయాన్3ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించాలని భావిస్తున్న ఇస్రోకు.. 'లునా25' ప్రయోగంతో రష్యా పోటీ ఇస్తోంది..చంద్రయాన్ 3 ప్రయోగానికి మొత్తం 40 రోజులకుపైగా సమయం పడితే.. రష్యా పంపిన లూనా కేవలం 12 రోజుల్లోనే ల్యాండ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మనకంటే తక్కువ టైమ్‌లోనే వాళ్లు చేరుకుంటున్నారు. కానీ ఇక్కడ ఖర్చును కూడా గమనించాలి. లూనాకు అయిన ఖర్చు రష్యా అధికారికంగా ప్రకటించలేదు. కానీ సుమారు 1500 నుంచి 2000 కోట్ల రూపాయల వరకూ ఖర్చు అయినట్టు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన చంద్రయాన్‌తో పోలిస్తే..మూడు రెట్లు ఖర్చు ఎక్కువ వాళ్లకి. సో.. మనకున్న తక్కువ బడ్జెట్, టెక్నాలజీలోనే మన సైంటిస్టులు అద్భుతాలు సృష్టిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం.రెండు ఇంజిన్లు ఫెయిల్ అయినా.. సాఫ్ట్ ల్యాండింగ్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా చెప్తున్నారు ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్. దీంతో ఈసారి చంద్రుడిపై అడుగుపెట్టి. జాబిలి రహస్యాలు ఛేదిస్తామని ధీమాగా ఉంది ఇస్రో. ఇప్పటికే చంద్రుడి చుట్టు చంద్రయాన్ 3 తిరుగుతోంది. మరోవైపు రష్యా చేపట్టిన లూనా 25 కూడా 5 నుంచి 7 రోజుల పాటు చంద్రుడి కక్ష్యలో ఉంటుంది.

మరి ఈ రెండూ ఏమైనా ఢీకొట్టే అవకాశాలు ఉన్నాయా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అలాంటిదేమీ లేదంటున్నారు సైంటిస్టులు. ఎందుకంటే ఈ రెండింటి ల్యాండింగ్ ప్రదేశాలు వేరు. లక్ష్యాలు కూడా వేరు.చంద్రయాన్ 3 అనేది జాబిలిపై ఉన్న నీటి జాడలు, ఉపరితలాన్ని పరిశీలించేందుకు వెళ్తోంది. లూనా 25 మాత్రం 30 కేజీల పేలోడ్‌ను మోసుకెళ్తోంది. చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసరమయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్ హార్డ్‌వేర్‌తో పాటు కొన్ని సైంటిఫిక్ మెటీరియల్స్ ఇందులో ఉన్నాయి.

ఈ లూనా25 ప్రయోగంపై రష్యాకు అభినందనలు తెలిపింది ఇస్రో. ఈ అంతరిక్ష ప్రయాణంలో మనకు మరో మీటింగ్ పాయింట్ ఉండటం అద్భుతం" అని ట్విటర్‌లో రాసుకొచ్చింది. చంద్రయాన్3, లూనా25 మిషన్లు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించింది. ఎందుకంటే.. రష్యా మనకి మిత్ర దేశం. ఆయుధాల సప్లై దగ్గర నుంచి అంతర్జాతీయ వేదికలపై పరస్పరం మద్ధతు ఇచ్చుకుంటూ ముందుకు సాగుతున్నాయి రెండు దేశాలు. అంతేకాకుండా స్పోర్టివ్‌నెస్‌గా తీసుకున్న ఇస్రో అభినందలు తెలిపింది.మరోవైపు వరుస ప్రయోగాలతో లూనార్ ఆర్బిట్‌లో క్రౌడ్ కనిపిస్తోంది. ఎక్కువ వెహికల్స్ వస్తే రోడ్డు రద్దీగా మారినట్టే.. వరుస ప్రయోగాలతో లూనార్ ఆర్బిట్‌లో కూడా రద్దీగా మారింది. ఆర్బిట్‌లో ప్రస్తుతం 6 యాక్టివ్‌గా ఉన్నాయి. వాటిలో నాసా ప్రయోగాలకు సంబంధించినవి నాలుగు అయితే.. ఇండియాకు సంబంధించిన చంద్రయాన్ 2 కూడా ఇప్పటికే ఆర్బిట్‌లో ఉంది. ఇక కొరియాకు చెందిన ఓ ఆర్బిటార్ కూడా ఉంది.





# ఆగస్టు 15 లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలి

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

జిల్లాలో ఆగస్టు 15 లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ప్రగతి భవన్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన 11వ వ్యవసాయ భూమి గణన శిక్షణ తరగతి కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు పాల్గొని అవగాహన కల్పించారు. డి.డి. ప్లానింగ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...స్వతంత్ర భారతదేశంలో మొదటిసారి 197071 ప్రాంతంలో కమతాల గణన చేసామని, చివరి సారిగా 201516 సంవత్సరంలో జరిగిందని, ప్రస్తుతం 202122 సంవత్సరానికి ప్రామాణికంగా తీసుకుంటూ కమతాల గణన చేపట్టామని తెలిపారు. గతంలో కమతాల గణన మాన్యువల్ గా చేసేవారని, నేడు భారత ప్రభుత్వం రూపొందించిన యాప్ ఎన్యూమరేటర్స్ agcensus.gov.in లో డాటా సేకరించాలని తెలిపారు. రైతుల వారీగా కమతాల వివరాలు సేకరించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. గణాంకులుగా ఏఈఓ లను మొదటిసారి నియమించడం జరిగిందని, పకడ్బందీగా సమాచారం సేకరించి రోజువారి పర్యవేక్షణ అధికారులకు పంపించాలని తెలిపారు. మొదటి దశలో కమతాల వారీగా విస్తీర్ణం, సామాజిక వర్గం, సాగుదారుల లింగ బేధం వివరములు సేకరించాలని, రెండవ దశలో 20 శాతం పంటల వివరాలు, నీటిపారుదల వివరాలు సేకరించడం జరుగుతుందని, మూడవ దశలో 7 శాతం ఎరువులు క్రిమి సంహారక మందుల వాడకం, పశు సంపద, వ్యవసాయ పరికరాల సమాచారం సేకరించాలన్నారు. జిల్లాలో మొదటి దశ కమతాల గణన కోసం 45 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను ఎన్యూమరేటర్స్ గా నియమిస్తున్నామని, వీరినీ సూపర్వైజర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. మొదటి దశ గణన ఆగస్టు 15 లోగా పూర్తిచేయాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వం వివిధ అభివృద్ధి ప్రణాళికలను, సామాజిక ఆర్థిక విధానాలను తయారు చేయుటకు వ్యవసాయ గణన కమతాల లెక్కింపు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఓ సామ్యూల్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సంజీవరావు, డి.వి. హెచ్. ఓ. రంగారావు, డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారులు కవిత, అలివేని ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ఆత్మకూరు బ్యాంక్ నుంచి డబ్బులు మాయం

**జయభేరి, కర్నూలు, ఆగస్టు 12 :**

సైబర్ నెరగాళ్లు రెచ్చిపోతున్నారు. విశాల్ నటించిన అభిమన్యుడు సినిమాను తలపించేలా ఖాతాదారుల ప్రమేయం లేకుండా అకౌంట్లో నుండి డబ్బులను మాయం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్. కొత్తపల్లిలోని ఎస్బీఐ బ్యాంక్ కు చెందిన పలు ఖాతాదారుల అకౌంట్ లో ఈనెల 5 నుండి ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు సుమారు 70 మంది ఖాతాదారుల నుండి లక్షల రూపాయలలో డబ్బులు విత్ డ్రా కావడంతో బాధితులు బ్యాంకులు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరుగులు తీస్తున్నారు. కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును బ్యాంకుల్లో తమకు తెలియకుండానే సైబర్ నేరగాళ్లు దోచుకోవడంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్, ఇతర అవసరాల కోసం వేసిన వేలిముద్రలను అక్రమంగా ఉపయోగించుకుని పేదలు, నిరక్షరాస్యులను టార్గెట్ చేస్తూ వారి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు.తాము డబ్బు తీసుకోకున్నా.. ఖాతాలు నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశం రావడంతో బాధితులు బ్యాంకులకు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరుగులు తీస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వెళ్లి విచారిస్తే వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇటీవల చాలామంది మహిళల ఖాతాల్లో అమ్మ ఒడి నగదు జమైంది. చాలామంది సీఎస్పీ కేంద్రాలకు వెళ్లి డబ్బులు తీసుకున్నారు. బ్యాంకుల్లో రద్దీ అధికంగా ఉండటం, సర్వర్లు పని చేయకపోవడంతో కొందరు సీఎస్పీ కేంద్రాలను సంప్రదించారు. ఇలా ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్ చేసుకునే సమయంలో వేలిముద్రలు వేశామని కొంతమంది బాధితులు చెబుతున్నారు. వారి ఆధార్, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంతో ఆధునిక సాంకేతికను వినియోగించి వేలిముద్రలు చోరీ చేసి నగదు తస్కరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. మరికొందరు స్థలాలు పొలాల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్‌లో వేలిముద్రలు వేసామని అక్కడ ఏమైనా పొరపాటు జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కష్టపడి సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న సొమ్మును తమకు తెలియకుండానే ఇతరులు దోచుకోవడంతో ఖాతాదారులు కలవరం చెందుతున్నారు. ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్, ఇతర అవసరాల కోసం వేసిన వేలిముద్రలను అక్రమంగా ఉపయోగించుకుని తాము డబ్బు తీసుకోకున్నా.. ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశం రావడంతో బాధితుల బ్యాంకులకు పరుగులు తీస్తున్నారు. ఆత్మకూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురి బ్యాంకు ఖాతాల నుంచి వరుసగా మూడు రోజులపాటు నగదు తీసుకున్నారు. ఒక్కొక్కరి ఖాతా నుంచి రూ.6,500 రూ.7,000, రూ.9000 రూ.11,000, రూ.20,000 తీసుకున్నారు.మండలంలోని బైర్లూటి, నాగలూటి గూడేలకు చెందిన నలుగురు ఖాతాల నుంచి 30 వేలు, రూ.40 వేలు, రూ.50 వేలు జిల్లా చొప్పున దోచుకున్నారు. ఖాతాదారుల్లో ఇప్పటి వరకు సుమారు 70 మంది బాధితులను ఉన్నట్టు సమాచారం.. ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వెళ్లి విచారిస్తే వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇటీవల చాలామంది మహిళల ఖాతాల్లో అమ్మఒడి నగదు సీఎస్పీ కేంద్రాలకు వెళ్లి డబ్బులు తీసుకున్నారు. బ్యాంకుల్లో రద్దీ అధికంగా ఉండటం, సర్వ పని చేయకపోవడంతో కొందరు సిఎస్పీ కేంద్రాలను సంప్రదించారు. ఇలా ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్ చేసుకునే సమయంలో వేలిముద్రలు వేశామని చొప్పున కొంతమంది బాధితులు చెబుతున్నారు. ఆధార్, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంతో ఆధునిక వినియోగించి వేలిముద్రలు చోరీ చేసి నగదు తస్కరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే ఆత్మకూరు ఎస్బీఐ లో పనిచేస్తున్న ఫీల్డ్ అఫిసర్ ఇంట్లో నలుగురి ఖాతల నుండి అమౌంట్ కట్ కావడం విశేషం.

# తెలంగాణలో కాక రేపుతున్న గ్రూప్ 2





**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 12**

తెలంగాణలో గ్రూప్ 2 పరీక్ష వాయిదా వ్యవహారం పొలిటికల్ కాక రేపుతోంది. కొందరు అభ్యర్థుల ఆందోళనతో మొదలైన వివాదాన్ని ఇప్పుడు రాజకీయా పార్టీలు అందుకున్నాయి. ఓ నెల రోజుల పాటు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటని ప్రశ్నిస్తున్నాయి. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్‌తో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఆయన హైదరాబాద్‌లో గన్ పార్క్ వద్ద నిరసన చేపట్టేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్నపోలీసులు ఆయన ఇంటిని అర్ధరాత్రి ముట్టడించారు.

ప్రవీణ్ కుమార్ బయటకు రానీయకుండా కార్యకర్తలు అటువైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీక్షకు అందరూ కదిలి రావాలని ఆయన శుక్రవారమే ట్విటర్‌లో మెసేజ్ చేశారు. " TSPSC ఆధ్వర్యంలో ఆగస్టు 29,30 నాడు జరగబోయే గ్రూప్ 2 పరీక్షను మూడు నెలలు వాయిదా వేయాలని నేను, ప్రొ కోదండరాం ఇతర మేధావులు, సామాజిక ఉద్యమకారులం అందరం తెలంగాణ అమర వీరుల స్థూపం, గన్ పార్క్ వద్ద శాంతియుతంగా సత్యాగ్రహం చేయబోతున్నం. ఇది ఎవరి మీదనో కోపంతోనో, పంతం నెగ్గించుకోవాలనో చేస్తున్న దీక్ష కాదు. కేవలం తెలంగాణలో 5.75 లక్షల అభ్యర్థుల గుండె చప్పుడును పాలకులకు చేరవేసి తెలంగాణ బిడ్డలకు న్యాయం జరిగేలా చూసే ప్రయత్నమే.

అనవసరంగా ఆంక్షలు పెట్టకండి." అని రాసుకొచ్చారు. అటు కోదండ రామ్‌ని కూడా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయనతోపాటు మిగతా నేతలను రాత్రి నుంచి ఇల్లు కదలనీయకుండా చేశారు. ఉదయం నుంచి ఆయన్ని హౌస్ అరెస్టు చేయడంతో ప్రవీణ్ కుమార్ తన ఇంట్లోనే దీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు ఈ దీక్ష కొనసాగనుంది. గ్రూప్ 2 వాయిదా వేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఆందోళనలకు సిద్ధమైంది దీంతో లీడర్లను ముందుగానే హౌస్ అరెస్టులు చేశారు. ఎక్కడి వాళ్లను అక్కడే నిర్బంధించారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. తుపాకులతో తమను కాల్చి చంపేయాలని రిక్వస్ట్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయడం లేదని వారి తరపున పోరాడే ఛాన్స్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు కాంగ్రెస్ నాయకులు. 9 ఏళ్ల పాటు నిద్రపోయిన సర్కారు ఇప్పుడు ఎన్నికల టైంలో నోటిఫికేషన్లు ఇచ్చారని కాంగ్రెస్ లీడర్లు ఆరోపించారు. వాటిని కూడా సక్రమంగా నిర్వహించలేకపోయారని విమర్శించారు. పేపర్ లీక్‌లతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారన్నారు. వారికి ఇస్తామన్న నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇలా నిరుద్యోగుల భరోసా ఇవ్వడానికి అండగా ఉంటే హౌస్ అరెస్టులు చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. 9 ఏళ్ల పాటు నిద్రపోయిన కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయనీ వార్నింగ్ ఇచ్చారు.

ఇలా హడావిడిగా నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి పెద్ద ఇష్యూను పక్కదారి పట్టించడానికే బిజెపి నాయకులతో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం ధర్నాలు చేయిస్తున్నారని ఆపరోపిస్తోంది కాంగ్రెస్. ఇదంతా చీకటి ఒప్పందంలో భాగంగా ప్లాన్ ప్రకారం నడుస్తోందన్నారు. 3వేల నిరుద్యోగ భృతినీ విద్యార్థుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు.

# వరల్డ్ కప్ టికెట్ల అమ్మకాలు ఆ రోజు నుంచే..

# ఇండియా మ్యాచ్‌ల తేదీలు ఇవే



వరల్డ్ కప్ టికెట్ల అమ్మకాలపై ఐసీసీ కీలకమైన ప్రకటన చేసింది. ఇండియా మ్యాచ్‌ల టికెట్లను విడతల వారీగా అమ్మనున్నారు. ఆ తేదీలేంటో ఇప్పుడు చూద్దాం.: క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వన్డే వరల్డ్ కప్ 2023 టికెట్ల అమ్మకాలు త్వరలోనే షురూ కానున్నాయి. బుధవారం (ఆగస్ట్ 9) రాత్రి టికెట్ల అమ్మకాలకు సంబంధించి ఐసీసీ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ మెగా టోర్నీ టికెట్ల అమ్మకాలు ఆగస్ట్ 25 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపింది. అక్టోబర్ 5న వరల్డ్ కప్ ప్రారంభం కానుండగా.. సరిగ్గా 40 రోజుల ముందు టికెట్ల అమ్మకాలు మొదలుపెట్టనున్నారు.

ఇక ఈ టోర్నీలో ఇండియా మ్యాచ్ లు, మిగతా మ్యాచ్ ల టికెట్ల అమ్మకాలను వేర్వేరుగా చేపట్టనున్నారు. ఇండియా లేని మ్యాచ్ ల కోసం టికెట్ల అమ్మకాలు ఆగస్ట్ 25 నుంచే ప్రారంభం కానుండగా.. ఇండియా మ్యాచ్ లవి మాత్రం ఆగస్ట్ 30 నుంచి అమ్మకాలు జరగనున్నాయి.

**వరల్డ్ కప్ 2023 టికెట్ల అమ్మకాల షెడ్యూల్**

**ఆగస్ట్ 25:** ఇండియా ఆడని వామప్ మ్యాచ్‌లు, ఇతర వరల్డ్ కప్ మ్యాచ్‌ల టికెట్లు. **ఆగస్ట్ 30:** గువాహటి, త్రివేండ్రంలో ఇండియా ఆడే వామప్ మ్యాచ్‌ల టికెట్లు. **ఆగస్ట్ 31:** చెన్నై (ఆస్ట్రేలియాతో), ఢిల్లీ (ఆఫ్ఘనిస్థాన్), పుణె (బంగ్లాదేశ్)లలో ఇండియా ఆడే మ్యాచ్ ల టికెట్లు. **సెప్టెంబర్ 1:** ధర్మశాల (న్యూజిలాండ్), లక్నో (ఇంగ్లండ్), ముంబై (శ్రీలంక)లలో ఇండియా ఆడే మ్యాచ్ ల టికెట్లు. **సెప్టెంబర్ 2:** బెంగళూరు (నెదర్లాండ్స్), కోల్‌కతా (సౌతాఫ్రికా) లలో ఇండియా ఆడే మ్యాచ్ ల టికెట్లు. **సెప్టెంబర్ 3:** అహ్మదాబాద్ (పాకిస్థాన్)లో ఇండియా ఆడే మ్యాచ్ టికెట్లు. **సెప్టెంబర్ 15:** సెమీఫైనల్స్ (ముంబై, కోల్‌కతా), ఫైనల్ (అహ్మదాబాద్) టికెట్ల అమ్మకాల ప్రకటనతోపాటు వరల్డ్ కప్ కు సంబంధించిన అప్‌డేట్స్ కోసం తమ వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని కోరింది. దీనికి సంబంధించిన లింక్ ఆగస్ట్ 15 నుంచి యాక్టివ్ అవుతుంది.

మరోవైపు వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ సహా 8 మ్యాచ్ ల షెడ్యూల్లో మార్పులు చేసిన విషయం తెలిసిందే. కొత్త షెడ్యూల్ ప్రకారం ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ అక్టోబర్ 14నే జరగనుంది.



# తిరుమల నడక మార్గాల్లో మరింత పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

**నడక దారుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి**

**500 సిసి కెమెరాలు ఏర్పాటు**

**నడక మార్గాలను సత్వరంగా మూసి వేసేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తాం టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి**

**తిరుమల :**

అలిపిరి శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరింత పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం టీటీడీ, అటవీ పోలీస్ అధికారులతో ఈవో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ... తిరుమల నడకదారిలో చిన్నారిపై చిరుత దాడి చాలా బాధాకరమన్నారు. నడకమార్గంలో 500 సిసి కెమెరాలు ఏర్పాటు చెస్తామని చెప్పారు. నడక మార్గానికి ఇరువైపులా కంచె ఏర్పాటు చేసేందుకు సమగ్ర నివేదిక అందించాలని డి.ఎఫ్.ఓ ను ఆదేశించారు. చిరుత దాడి ఘటనపై సిసిఎఫ్ శ్రీ నాగేశ్వరరావు అధ్వర్యంలో సీన్ రీకనస్ట్రక్సన్ చెయ్యించి, చిరుతను బంధించడం కోసం బోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నడకదారిలో ఇప్పటికే 30 మంది టీటీడీ భద్రత సిబ్బంది, 10 మంది ఫారెస్ట్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. రెండు నడక మార్గాల్లో పారెస్టు, పోలీస్, టీటీడీ కలిసి మరింత ఎక్కువ మందితో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. 100 మంది భక్తుల గుంపుకు సేక్యూరిటి సిబ్బందిని ఏర్పాటు చేసి అనుమతించనున్నట్లు చెప్పారు. నడకదారులలో మధ్యాహ్నం 23 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతించే అంశాలపై సాధ్యా సాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా వుండేందుకు, త్వరలో అటవీ శాఖ అధికారులు అందించే నివేదిక ఆధారంగా పటిష్టమైన భద్రత చర్యలు చేపడతామని ఆయన వివరించారు. చిన్నపిల్లలతో నడక మార్గాల్లో వచ్చే తల్లితండ్రులు వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేశారు. సిసిఎఫ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ... ట్రాంక్విలైజర్స్, బోన్లు వినియోగించి నడక మార్గాల్లో సంచరించే వన్య మృగాలను బంధించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ 2 జగదీశ్వర్ రెడ్డి, తిరుమల ఏఎస్ పి ముని రామయ్య, డిఇ ఎలక్ట్రికల్ రవి శంకర్ రెడ్డి, డిఎఫ్ ఓ శ్రీనివాసులు, విజివోలు బాల్ రెడ్డి, గిరిధర్, మనోహర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వన్ సైడ్ లవ్..

## వారాహీ యాత్రలో కమలం ఎక్కడ

**విజయవాడ, ఆగస్టు 12 :**

భారతీయ జనత పార్టీ పంచాయతీ నిధులను దారి మళ్లించినందుకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేసింది. ఈ ధర్నాల్లో అనూహ్యంగా జనసేన పార్టీ నేతలు కూడా పాల్గొన్నారు. ఒంగోలు, తిరుపతి వంటి చోట్ల జనసేన నేతలు... ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరుపతి లోక్ సభ ఉపఎన్నికల తరవాత రెండు పార్టీల మధ్య కనిపించిని గ్యాప్ వచ్చింది. ఇప్పటి వరకూ ఎప్పుడూ... బీజేపీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో జనసేన... జనసేన పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో బీజేపీ పాలు పంచుకోలేదు. పొత్తులో ఉన్నామంటారు కానీ కలిసి పని చేయలేదు. కానీ ఇప్పుడు జనసేనాధినేత మనసులో మార్పు వచ్చింది. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజు ఉన్నప్పుడు ఆయన వైసీపీకి అనుకూలంగా ఉంటారన్న ప్రచారం జరిగేది. పవన్ కల్యాణ్ చాలా సార్లు తనకు బీజేపీ రాష్ట్ర నేతలతో అసలు సంబంధాలు లేవని కేంద్ర నేతలతోనే పరిచయం అని ప్రకటించారు. పురందేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. పవన్ తో ఫోన్ లో మాట్లాడతానని.. కలిసి పోరాటం చేస్తామని ఒకటి రెండు సార్లు ప్రకటించారు. ఇంత కాలం లేని సహకారం ఇప్పుడే ప్రారంభం కావడంతో అంతర్గతంగా ఏదో జరిగే ఉంటుందని పవన్ కల్యాణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉంటారని భావిస్తున్నారు. పురందేశ్వరి వైసీపీపై పోరాటం విషయంలో రాజీ పడరని భావించడంతోనే జనసేన క్యాడర్ కు బీజేపీ ధర్నాల్లో పాల్గొనే అనుమతి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. కారణం ఏదైనా ఇప్పటికి బీజేపీ, జనసేన ఉమ్మడి ఉద్యమాలు ప్రారంభించినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వంపై పురందేశ్వరి చేసిన ఆరోపణలకు సంబంధించి.. వైసీపీ నేతలు చేస్తున్న ప్రకటనలు.. అక్రమ అప్పులు.. ఆర్థిక లావాదేవీలు.. అక్రమ మద్యం వ్యాపారాలపై తీవ్ర స్థాయిలో పోరాటాలు చేయాలనుకుంటున్నారు. మరో వారం రోజుల్లో బీజపీ, జనసేన ఉమ్మడి కార్యాచారణ ప్రకటించే అవకాశం ఉందని బీజేపీ నేతలు చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తో సమావేశం అవుతానని పురందేశ్వరి గతంలో ప్రకటించారు. అయితే పవన్ వారాహియాత్రలో బిజీగా ఉన్నారు. రాష్ట్ర బాధ్యతలు కొత్తగా చేపట్టినందున.. పురందేశ్వరి కూడా బీజేపీ అంతర్గత వ్యవహారాల్లో చాలా బిజీగా ఉన్నారు. సందర్భం వచ్చినప్పుడు ఇద్దరు నేతలు సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత పొత్తులు.. ఎన్నికల్లో కలసి పోటీ చేయడంపై ఓ స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ఏదైనప్పటికీ బీజేపీ ధర్నాలో



జనసేన పార్టీ నేతలు కనిపించారు. కానీ ఉత్తరాంధ్రలో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేస్తూంటే ఒక్క బీజేపీ నేత కూజా సంఘీభావం చెప్పలేదు. బీజేపీ క్యాడర్ వారాహియాత్రలో కనిపిచంచలేదు. పరస్పర సహకారం ఉండాలి కదా అనేది జనసేన నేతల వాదన. మొదటి నుంచి జనసేన ప్రజాదరణను.. బీజేపీ తన ప్రజాదరణకు చెప్పుకునేందుకు ప్రయత్నించడం వల్లనే.. రెండు పార్టీల మధ్య సమస్యలు వచ్చాయని .. బీజేపీ ఇంకా తన తీరు మార్చుకకోపోతే కష్టమన్న అభిప్రాయంతో ఉంది. ఓట్లు చీలనివ్వకూడనది పట్టుదలగా ఉన్న పవన్.. బీజేపీని కూడా తనతో పాటు కలుపుకుని వెళ్లాలనుకుంటున్నారు. కానీ బీజేపీనే.. ఒక్క వైపు మాత్రమే చూస్తోందన్న అభిప్రాయాలు ఇలాంటి పరిమామాల వల్లే చోటు చేసుకుంటున్నాయని జనసేన వర్గాలు అంటున్నాయి.

# కాలి నడక దారిలో భక్తుల్లో వణుకు

**తిరుపతి, ఆగస్టు 12, (న్యూస్ పల్స్)**

తిరుమల శ్రీనివాసుడి దర్శనానికి కాలి మార్గంలో వెళ్లాలంటే భక్తులు భయపడిపోతున్నారు. దేవుడి దర్శనం సంగతి తర్వాత ముందు ఆ దారిలో వెళ్తే ఎటు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని కంగారు పడుతున్నారు. తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు, పాముల సంచారం సాధారణమైపోతోంది. ఇప్పటి వరకు నడక మార్గంలో క్రూర మృగాలు తిరుగుతూ ఉండేవి కానీ ఎవరిపై దాడి చేసిన ఘటన చాలా అరుదుగా ఉండేవి. ఎవరి దారిలో వారు వెళ్లిపోయే వారు కానీ ఈ మధ్య కాలంలో చిరుత దాడులు ఎక్కువైపోయాయి. ఈ ఏడాదిలోనే ఇది రెండో దాడి. దీంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. తిరుమల శ్రీనివాసుడు అంటేనే కోట్ల మంది ప్రజలకు ఆరాధ్య దైవం. అలాంటి దేవుని వద్దకు వెళ్లే మార్గంలో కూడా భక్తులు సెంటిమెంట్ పాటిస్తుంటారు. కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకోవాలని అనుకుంటారు. అలా వెళ్లాలనుకున్న వారిలో భయాందోళన మొదలయ్యాయి. వరుసగా చిరుత దాడి చేసిన ఘటనలు వెలుగు చూస్తుండటంతో కంగారు పెట్టిస్తోంది. దాడి జరిగినప్పుడల్లా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ ప్రకటనలు ఇస్తోంది. మొన్న జూన్‌లో జరిగినప్పుడు కూడా అదే చెప్పారు. బాలుడు ప్రాణాలతో బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ దాడితో అలర్ట్ అయిన టీటీడీ కొన్ని భద్రతా చర్యలు తీసుకుంది. నడక



మార్గంలో వచ్చే వారి కోసం ప్రత్యేక జాగ్రత్తలు పాటించింది. ఎవరినీ ఒంటరిగా వెళ్లనీయకుండా గుంపులుగుంపులుగా పంపించింది. రాత్రి పూట ప్రయాణాలను పూర్తిగా నిషేధించింది. దాడి చేసిన చిరుతలను కూడా బంధించింది. దట్టమైనఅటవీ ప్రాంతంలో విడిచి పెట్టింది. కొన్ని రోజులు ఈ చర్యలు కఠినంగా అమలు చేసిన టీటీడీ తర్వాత లైట్ తీసుకున్నట్టు కనిపిస్తోంది.

ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా కనీస జాగ్రత్తలు తీసుకోవడంలో టీటీడీ విఫలమైందని అంటున్నారు. పాపను చిరుత లాక్కెళ్లి చంపేయడంతో మరోసారి కాలిమార్గంలో భద్రతపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ పాత రూల్‌స్‌ను కఠినం చేస్తోంది. ఎవరినీ ఈ మార్గంలో ఒంటరిగా పంపించడం లేదు. గుంపులు గుంపులుగా విడిచిపెడుతోంది. తిరుమల నడక మార్గంలో ఈ ఏడాదిలోనే రెండు విషాధాలు చోటు చేసుకోవడం కాస్త కలవర పెట్టే అంశమే అంటున్న భక్తులు. జూన్‌లో జరిగిన చిరుత దాడిలో బాలుడు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. తీవ్ర గాయాలపాలైన ఆ బాలుడికి మెరగైన వైద్యం అందించింది టీటీడీ. పూర్తిగా కోలుకుతున్న తర్వాత తల్లిదండ్రులకు అప్పగించింది. లక్షిత విషయంలో మాత్రం ఘోరం జరిగిపోయింది. దాడి జరిగింది రాత్రి పూట కావడంతో భక్తులు, అధికారులు త్వరగా స్పందించలేకపోయారు. రాత్రంతా గాలించినా చిన్నారిని కాపాడుకోలేకపోయారు. ఉదయం వరకు అసలు పాపను చిరుత ఎటు తీసుకెళ్లిందో కూడా తెలుసుకోలేకపోయారు. ఉదయం కొండకు వస్తున్న భక్తులు గుర్తించి చెప్పే వరకు ఆచూకి కనుగోలేకపోయారు. ఇదే తీవ్ర విషాదాన్ని నింపుతోంది.



# తిరుమలలో దారుణం చిన్నారిని చంపేసిన చిరుత

**తిరుపతి, ఆగస్టు 12 :**

అలిపిరి నడక మార్గంలో విషాదం నెలకొంది. అలిపిరి నడక మార్గంలో చిన్నారిపై చిరుత దాడి చేసింది. ఆరేళ్ల లక్షితను అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. చిరుత దాడిలో తీవ్రంగా గాయపడిన లక్షిత మృతి చెందింది. తమ బిడ్డను చిరుతు లాక్కెళ్లిందని పోలీసులకు పాప తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. లక్షిత మృతి దేహం కోసం టిటిడి అటవీ శాఖ, విజిలెన్స్, పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. నడక మార్గంలో నరసింహ స్వామి ఆలయం వద్ద ఈ దాడి జరిగింది. నెల క్రితం మూడేళ్ళ బాలికపై చిరుత దాడి చేసింది. రాత్రి తిరుమలకు వెళ్తున్న టైంలో పాపను చిరుతు లాక్కెళ్లిపోయింది. అయితే పాపా తప్పిపోయిందని అంతా అనుకున్నారు. తమతో వచ్చిన పాప కనిపించడం లేదని పోలీసులుకు లక్షిత ఫ్యామిలీ ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు సీక్రెట్‌గా విచారణ చేపట్టారు. రాత్రాంతా గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రంగా గాలింపు చర్యలు చేపట్టినా పోలీసులు, టీటీడీ సిబ్బంది పాప కనిపించలేదు. ఉదయం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయానికి వచ్చారు. అయితే కాలినడకన వెళ్తున్న భక్తులకు లక్షిత డెడ్‌బాడీ కనిపించింది. చాలా మంది ఆ దృశ్యాలను చూసి భయపడిపోయారు. వెంటనే కొందరు తిరుమల సిబ్బంది, పోలీసులకు ఫిర్యాదు చేశారు. భక్తుల నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి డెడ్‌బాడీని పరిశీలించారు. ఫ్యామిలీ చెప్పిన ఆనవాళ్లు ఉండటంతో అది లక్షిత మృతదేహంగా గుర్తించారు. భక్తుల ద్వారా సమాచారం విషయం బయటకు వచ్చింది. పాప మృతదేహాన్ని పొస్టుమార్టం కోసం రుయా ఆసుపత్రికి తరలించారు. పాప మృతితో ఆ ఫ్యామిలీ తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. తిరుమలేశుడి దర్శనానికి వస్తే పాప ప్రాణం పోయిందని బోరుమంటోందా ఫ్యామిలీ.

# పంద్రాగస్టుకు సిక్కోలు చేనేత కార్మికులు

**విజయవాడ, ఆగస్టు 12 :**

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆగస్టు 15 వేడుకల్లో సామాన్యులను భాగస్వాములను చేయాలని కేంద్రం భావించింది. అందుకే దేశవ్యాప్తంగా సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణ కార్మికులను ఆహ్వానిస్తోంది. ఇలా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులను దేశవ్యాప్తంగా ఎంపిక చేసి వారికి ఆహ్వానాలు పంపింది. వీరితోపాటు పీఎం కిసాన్ లబ్ధిదారులు 1800 మందిని స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించింది. వైబ్రెంట్ విలేజెస్‌లో భాగంగా ఆయా గ్రామాల రైతులు, మత్స్యకారులు, నేతన్నలు, సర్పంచ్‌లు, టీచర్స్, నర్సులను పిలిచారు. పార్లమెంట్ భవనం సెంట్రల్ విస్తా నిర్మించిన కార్మికులు, సరిహద్దు రహదారుల నిర్మాణ సంస్థ, అమృత్ సరోవర్ ప్రాజెక్టులు, హర్‌ఘర్ జల్ యోజన ప్రాజెక్టులకు సేవలు అందించిన సిబ్బందిని ఫ్యామిలీతో కలిసి రావాలని సూచించారు. అలాంటి అవకాశాన్ని శ్రీకాకుళం జిల్లా పొందూరుకు చెందిన కార్మికులు దక్కించుకున్నారు. ఎప్పటి నుంచో నేత పనే వృత్తిగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు రావాలని సమాచారం అందించారు. వాళ్లు ఢిల్లీ బయల్దేరి వెళ్లనున్నారు. పొందూరకు చెందిన 50 ఏళ్ల బల్ల భద్రయ్యకు, జల్లేపల్లి సూర్యకాంతానికి ఆహ్వానం అందింది. 35 ఏళ్ల నుంచి నేత పని చేస్తున్న భద్రయ్య 100 కౌంటర్ బంగారు అంచు కలిగిన పంచెలు నేయడంలో దిట్ట. సూర్యాకాంతం దారం తీయడంలో మంచి పనిమంతురాలు. భద్రయ్య తన భార్య లక్ష్మి, సూర్యకాంతం ముగ్గురు కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. వీళ్ల ముగ్గురు ఎర్రకోటలో జరిగే వేడుకకు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. మాజీ ప్రధానులు, ఇతర దేశాల ప్రతినిధులు కూర్చునే ఏరియాలోనే వీళ్లకు సీట్లు ఇచ్చారు. స్వాతంత్ర్యపోరాటంలో ఖాదీది కీలక పాత్ర అని చెప్పిన కేంద్రం దేశవ్యాప్తంగా 75 మంది కార్మికులు ఈ వేడుకలకు ఆహ్వానిస్తోంది.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న వైసీపీ

**విజయవాడ, ఆగస్టు 12 :**

అధికారం చేతిలోకి వచ్చిన తర్వాత దాన్ని పోగొట్టుకోవాలని ఎవరూ అనుకోరు. నిలబెట్టుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారు. మొదటి మూడేళ్లు ఎలా రాజకీయం చేసినా.. ఎలా పరిపాలన చేసినా.. చివరి రెండేళ్లు మాత్రం రాముడు మంచి బాలుడు తరహాలో.. ప్రభుత్వం చాలా మంచిది అనే భావన ప్రజలకు కల్పించడానికి శతవిధాలా ప్రయత్నాలు చేస్తారు. విపక్షాలు ఎంత రెచ్చగొట్టినా.. తమ ప్లస్ పాయింట్లను హైలెట్ చేయడానికే ప్రయత్నిస్తాయి. కానీ ఈ సంప్రదాయ రాజకీయానికి వైసీపీ అధినేత జగన్ బ్రేకిచ్చారు. ఎన్నికల చివరి వరకూ.. తనదైన ఉద్రిక్తతల రాజకీయం నడిపించేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ప్లస్ పాయింట్లు చర్చల్లోకి రావడం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కానీ.. వైఎస్ఆర్‌సీపీ నేతల దుందుడుకు చర్యల వల్ల కానీ.. ఏపీలో ప్రభుత్వ పాలనా తీరుపై ఎప్పుడూ ఏదో ఓ వ్యతిరేక ప్రచారమే జరుగుతూ ఉంటుంది. గత వారమే తీసుకుంటే పుంగనూరు దాడులతో కలకలం రేగింది. తర్వాత చిరంజీవి ఏదో అన్నారని ఆయనపై విరుచుకుపడ్డారు. ఈ రెండు అంశాల్లోనూ ప్రభుత్వ తీరు సామాన్యుల్లో .. విస్మయానికి గురి చేసింది. గత నాలుగేళ్లుగా అమరావతి దగ్గర నుంచి పోలవరం వరకూ అన్ని విషయాల్లోనూ ఎప్పుడూ ఏదో ఓ వివాదం వెంటాడుతూనే ఉంది. విపక్ష పార్టీలపై దాడులు, కేసులు.. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి వంటివి కూడా హైలెట్ అయ్యాయి. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్నా అవే ఉద్రిక్తలు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం ఏకైక లక్ష్యం సంక్షేమం. అభివృద్ధిని పెద్దగా పట్టించుకోలేదు. ప్రజలందరి ఇళ్లకూ పథకాలు అందించడమే టార్గెట్‌గా పెట్టుకుంది. దీన్ని ప్రచారం చేసుకోవడానికి మూడేళ్ల కిందటి నుంచి ప్రణాళికలు రూపొందించుకుంది. గడప గడపకూ మన ప్రభుత్వం, స్పందన, జగనన్న సురక్ష, జగనన్నకు చెప్పుకుందాం.. ఇలా వరుస కార్యక్రమాలు ప్లాన్ చేశారు. కానీ ఎప్పుడూ అవి హైలెట్ కాలేదు. ఎక్కడైనా ప్రజలు ప్రజా ప్రతినిధుల్ని నిలదీస్తే అవే హైలెట్ అయ్యాయి. అదే సమయంలో బటన్ నొక్కే సభల్లో కూడా సీఎం జగన్ తన సంక్షేమ పథకాల గురించి పైపైన చెప్పుకుని మిగతా సమయం అంతా విపక్షాలను విమర్శించడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. దాంతో ఆ మాటలే హైలెట్ అవుతున్నాయి. అందుకే ఇప్పటి వరకూ ప్రభుత్వ పథకాల ప్రభావం ప్రజలపై ఎంత ఉందనేదానిపై రాజకీయవర్గాలు అంచనాకు రాలేకపోతున్నాయి. రాజకీయాల్లో కక్ష సాధింపులు అనేవి.. వేధింపులకు గురయ్యే వారికి ఓ అద్భుతమైన అవకాశాన్ని ఇస్తాయి. ఎందుకంటే ప్రజలు సానుభూతి చూపిస్తారు. అందుకే ఎక్కడైనా రాజకీయ పార్టీలు .. ప్రత్యర్థులపై వేధింపులకు పాల్పడే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయి. ఇబ్బంది పెట్టాలని అనుకుంటాయి కానీ.. ప్రజల నుంచి సానుభూతి లభించే అంతగా చేయాలని అనుకోవు. కారణం ఏదైనా.. గత నాలుగేళ్లుగా ఏపీలో విపక్ష పార్టీ నేతలపై ఎప్పుడూ జరగనన్ని దారుణాలు జరిగాయని.. రాజకీయంగా ప్రభుత్వం మారితే అధికార పార్టీ నేతలు ఇబ్బంది పడుతారన్న చర్చ జరుగుతోంది. మొత్తంగా రాజకీయాల్లో చర్చ అంతా.. వైసీపీ పాలనలోని మైనస్‌లపై నే సాగుతోంది ..కానీ వైసీపీ నమ్ముకున్న పథకాలు.. సంక్షేమంపై మాత్రం సాగడం లేదు. దీనికి ఆ పార్టీ చేసుకున్న స్వయంకృతమే కారణం.

జయభేరి
సినిమా

## నాన్న అలుపెరగని పోరాటం చేశారు



'నాన్న తన 63 ఏళ్ల సినీ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశారు. చాలా ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. సినీ కెరీర్‌లో ఎవరూ చేయనటువంటి ప్రయోగాలు, ఛాలెంజింగ్ పాత్రలు చేశారు' అన్నారు కథానాయిక శృతిహాసన్. విభిన్నమైన సినిమాలతో, వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన కథానాయకుడు కమల్ హాసన్ సినీ రంగ ప్రవేశం చేసి శనివారంతో 63 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సినీ రంగ ప్రముఖులు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రుతిహాసన్ తన తండ్రి కెరీర్‌పై చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. 'నాన్న సినీ పరిశ్రమలో ఎదగడానికి ఎంతో కష్టపడ్డారు. అలుపెరగని పోరాటం చేశారు. ఆరు దశాబ్దాలుగా సినీ రంగానికి తన సేవలను అందిస్తున్నారు' అని ట్వీట్‌లో పేర్కొన్నారు శ్రుతి. ఇప్పటి వరకు 230పైగా చిత్రాల్లో నటించిన కమల్‌హాసన్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియన్2 చిత్రంలో నటిస్తున్నారు. దీంతో పాటు ప్రభాస్ నాగ్ అశ్విన్ కలయికలో రూపొందుతున్న 'కల్కి 2898ఏడీ' చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు.



## బోల్డ్ లుక్స్‌తో కేక పెట్టించిన హెబ్బా పటేల్

హాట్ బ్యూటీల లిస్టు తీస్తే అందులో హెబ్బా పటేల్ ముందు వరుసలో ఉంటుంది. అందంతో టెంప్ట్ చేయడంలో తోటి హీరోయిన్లతో పోటీ పడటం అమ్మడి హ్యాబీ. అందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకున్న ఈ బ్యూటీ.. ఎప్పటికప్పుడు తన గ్లామర్ లుక్స్ వదులుతోంది. 1989 జనవరి 6న ముంబైలో జన్మించిన హెబ్బా పటేల్.. బీఎంఎంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. తొలుత కన్నడ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా కెరీర్ స్టార్ట్ చేసి ఆ తర్వాత తెలుగు తెరపైకి వచ్చింది. కుమారి 21ఎఫ్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది హెబ్బా పటేల్. తన అందాల వేడితో తొలి మూవీతోనే ప్రేక్షకుల మనసు దోచేసింది. అమ్మడికి యూత్ ఆడియన్స్ బాగా కనెక్ట్ అయ్యారు. ఆ తర్వాత అందివచ్చిన ప్రతి అవకాశంలో కూడా యూత్‌ని అట్రాక్ట్ చేస్తూ సొగసుల గాలం వేసింది. కానీ ఏం లాభం.. హెబ్బా అందాల ఆకర్షణ ఆమెకు భారీ హిట్స్ తీసుకురాలేకపోయింది. అమ్మడికి సూపర్ ఫాలోయింగ్ వచ్చినప్పటికీ కెరీర్ లో పెద్దగా హిట్ పడింది మాత్రం లేదు. ఈడోరకం ఆడోరకం, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాల్లో నటించిన హెబ్బా ఖాతాలో సరైన హిట్ పడలేదు. దీంతో స్పెషల్ సాంగ్స్ సైతం ఓకే చేస్తూ మైకం తెప్పిస్తున్న హెబ్బా పటేల్.. ఏ మాత్రం అవకాశం దొరికినా అందాలనే ఎరగా వేస్తూ పాపులారిటీ పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటో షూట్స్ షేర్ చేస్తూ కుర్రకారుకు గాలం వేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బోల్డ్ లుక్స్ తో పిచ్చెక్కించింది హెబ్బా. టాప్ ఓపెన్ చేసి హాట్ షోతో కెమెరా ముందు అందాల విందు చేసింది. దీంతో ఈ పిక్స్ క్షణాల్లో వైరల్ గా మారాయి. ఫాలోయింగ్ పెంచుకోవడంలో భాగంగా సోషల్ మీడియాలో కూడా హెబ్బా పటేల్ హవా నడిపిస్తోంది. ఎప్పటికప్పుడు తన లేలేత అందాల గేట్లు తెరిచి యువతకు మత్తెక్కిస్తోంది హెబ్బా. గ్లామర్ పరంగా యువతకు పిచ్చెక్కించేలా సోషల్ మీడియాలో ఫొటోస్ షేర్ చేస్తోంది. అందం, అందుకు తగ్గ అభినయం, ఆ అందాన్ని ఆరబోసే ధైర్యం ఉన్నప్పటికీ దర్శకనిర్మాతల చూపు హెబ్బాపై పడటం లేదు. దీంతో ఈ మధ్యకాలంలో హెబ్బా సినిమా ఆఫర్స్ తగ్గిపోయాయి. ప్రస్తుతం అడపాదడపా సినిమాల్లో కనిపిస్తోంది హెబ్బా. ఇటీవల ఎనర్జిటిక్ స్టార్ రామ్ తో కలిసి ఊపు తెప్పించే స్టెప్పులేసింది హెబ్బా. రెడ్ మూవీలో స్పెషల్ సాంగ్ చేసి యువతను హుషారెత్తించింది. ఛాన్స్ వస్తే ఐటెం సాంగ్ చేయడానికైనా సిద్ధమే అంటున్న హెబ్బా పటేల్.. ఎలాగోలా తన కెరీర్‌ని సక్సెస్ ట్రాక్ లోకి తీసుకురావాలని తెగ శ్రమిస్తోంది.



## 'స్కంద' ఆఫ్‌లైన్ ప్రమోషన్స్ కిక్-స్టార్ట్

మాస్ మేకర్ బోయపాటి శ్రీను 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఉస్తాద్ రామ్ పోతినేనితో మాస్ యాక్షన్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ 'స్కంద ది ఎటాకర్' రూపొందిస్తున్నారు. మోస్ట్ హ్యాపనింగ్ హీరోయిన్ శ్రీలీల ఈ చిత్రం కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవలే చిత్ర యూనిట్ మొత్తం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అద్భుతమైన స్పందన లభించగా, థమన్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగిల్ మ్యూజిక్ చార్‌టలలో టాప్ లో ఉంది. ఈలోగ మేకర్స్ ఆఫ్‌లైన్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఈ ఫిల్మ్ స్టాండీలు విడుదలయ్యాయి, అన్ని చోట్ల ఏర్పాటు చేయబడ్డాయి. స్టాండీ ఇమేజస్ ఒకదానిలో రామ్ యాక్షన్‌ప్యాక్డ్ అవతార్‌లో కనిపిస్తున్నారు. మరొక ఇమేజ్ రామ్, శ్రీలీల రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రజంట్ చేస్తోంది. యాక్షన్ పోస్టర్ మాస్‌ని ఆకట్టుకుంటే, రొమాంటిక్ పోస్టర్ ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పిస్తుంది.ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి, సినిమా చూడాలనే క్యూరియాసిటీని మరింత పెంచడానికి రెగ్యులర్ అప్‌డేట్‌లతో ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై అత్యున్నత సాంకేతిక ప్రమాణాలు, నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్ తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ డిటాకే కెమెరామెన్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా 'స్కంద' విడుదల కానుంది.

## కన్నడ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే' తెలుగులో 'బాయ్స్ హాస్టల్'

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యుషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, కంటెంట్ బేస్డ్ చిత్రాలని రూపొందించే చాయ్ బిస్కెట్ ఫిల్మ్‌స్‌తో కలిసి కన్నడ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు తీసుకొస్తుంది. నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించిన చిత్రం 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'. ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ నటించిన ఈ చిత్రంలో రిషబ్ శెట్టి, పవన్ కుమార్, షైన్ శెట్టి అతిథి పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రం 500+ థియేటర్ ఆర్టిస్టులను వెండి తెరకు పరిచయం చేయడం విశేషం. దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి కూడా ఒక నిర్మాతగా వరుణ్ గౌడ, ప్రజ్వల్ B. P., అరవింద్ S. కశ్యప్‌లతో కలిసి గుల్‌మోహర్ ఫిల్మ్స్, వరుణ్ స్టూడియోస్ బ్యానర్‌లపై ఈ చిత్రాన్ని నిర్మించారు. పరంవా పిక్చర్స్ బ్యానర్‌పై రక్షిత్ శెట్టి సమర్పించారు. ఈ చిత్రం గత నెలలో కన్నడలో విడుదలై యునానిమస్ పాజిటివ్ టాక్ తో బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ చిత్రం ఇప్పటికే 20+ కోట్లు వసూలు చేసి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ & చాయ్ బిస్కెట్ ఫిలిమ్స్ కలిసి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. తెలుగులో 'బాయ్స్ హాస్టల్' అనే టైటిల్ తో ఆగస్ట్ 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో హాస్టల్, అందులోని అబ్బాయిలు, ముఖాల్లో సీరియస్ ఎక్స్ ప్రెషన్ లో కనిపించారు. ఈ చిత్రానికి వెరీ ట్యాలెంటెడ్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించగా, అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీ అందించారు. సురేష్ ఎమ్ ఎడిటర్. మేకర్స్ విడుదల తేదీని అనౌన్స్ చేయడంతో తెలుగు ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి.






## టైగర్ దండయాత్ర టీజర్..

మాస్ మహారాజా రవితేజ తన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు' వంశీ దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్‌ది కాశ్మీర్ ఫైల్స్ , కార్తికేయ 2 తర్వాత బ్యానర్ నుండి వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు టైగర్ దండయాత్ర మొదలుకాబోతుంది. ఆగస్ట్ 17న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. టైగర్ నాగేశ్వరరావు రాకకు చిహ్నంగా టీజర్ పోస్టర్‌లో బిగ్ యాక్షన్‌లోకి దిగుతున్నట్లు కనిపిస్తోంది.దర్శకుడు వంశీ ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు, తనకి నిర్మాతల నుంచి పూర్తి మద్దతు లభిస్తుంది. ఇది రవితేజకు హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ. కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున, మేకర్స్ దీనిని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ మదీ ఐఎస్‌సి, సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ కాగా, మయాంక్ సింఘానియా సహ నిర్మాత. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 20న విడుదల కానుంది. తారాగణం: రవితేజ, నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ తదితరులు




## 'మిస్టర్ ప్రెగ్నెంట్' ఉల్టా పల్టా సాంగ్ లాంచ్

సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా నటిస్తున్న 'మిస్టర్ ప్రెగ్నెంట్' సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 18న రిలీజ్ కు రెడీ అవుతోంది. ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ సినిమా నైజాంలో విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని మైక్ మూవీస్ పతాకంపై దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఉల్టా పల్టా సాంగ్ ను మీడియా ప్రతినిధుల చేతుల మీదుగా రిలీజ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి మాట్లాడుతూ ఈ కాన్సెప్ట్ క్రియేట్ చేసేందుకు నా రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాను. నా వైఫ్ ప్రెగ్నెంట్ గా ఉన్నప్పుడు అన్ని దగ్గరుండి చూసుకున్నాను. ఏం చేసినా మనం వైఫ్ కు హెల్ప్ చేయగలం కానీ మనం ఆ బాధను తీసుకోలేం. ఇదొక సెన్సిటివ్ సబ్జెక్ట్. ఏమాత్రం బ్యాలెన్స్ తప్పినా వెకిలిగా, పిచ్చి కామెడీ చేశారని అంటారు. ఈ సినిమాలో హిలేరియస్ ఎంటర్ టైన్‌మెంట్ తో పాటు కదిలించే ఎమోషన్ కూడా ఉంటుంది. హీరో సోహైల్ మాట్లాడుతూ దర్శకుడు శ్రీనివాస్ నాకు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇన్నోవేటివ్ గా అనిపించింది. నేను మిస్టర్ ప్రెగ్నెంట్ కథే చేద్దామని ఫిక్స్ అయ్యాను. ఎందుకంటే ఇవాళ ఓటీటీల్లో డిఫరెంట్ కంటెంట్ చూసేందుకు ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. మా సినిమా కూడా వాళ్లకు అలాంటి అనుభూతి అందిస్తుందని నమ్మాను. ఈ సినిమా కోసం 15 రోజులు వర్క్ షాప్స్ చేశాం. రియల్ గా ప్రెగ్నెన్సీ అంత బరువుండే ప్రోత్సటిక్స్ వాడాము. ఎక్కడా ప్రెగ్నెన్సీ మీద కామెడీ డైలాగ్స్ పెట్టలేదు. సినిమా చూశాక మీ సిస్టర్స్, మదర్ ను హగ్ చేసుకుంటారు. ఈ సినిమా ఒప్పుకున్న టైమ్ లో మా సిస్టర్స్ ఇద్దరు ప్రెగ్నెంట్స్ గా ఉన్నారు. వాళ్లను చూస్తూ ప్రెగ్నెంట్ వుమెన్ బాడీ లాంగ్వేజ్ నేర్చుకున్నా. ఇకపై కూడా ఇలాంటి డిఫరెంట్ మూవీస్ చేస్తాను అన్నారు. హీరోయిన్ రూపా కొడవయూర్ మాట్లాడుతూ మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమాలో ఎంత ఫన్ ఉంటుందో అంత ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమా కథ విన్నప్పుడు వీళ్లు సరిగ్గా మూవీని క్యారీ చేయగలరా అనుకున్నాను కానీ షూటింగ్ చేస్తుంటే దర్శకుడు శ్రీనివాస్ కి ఉన్న క్లారిటీ, సోహైల్ డెడికేషన్ ఇవన్నీ చూసి ఇదొక మంచి మూవీ అవుతుందని నమ్మకం ఏర్పడింది. నేనొక డాక్టర్ ని, ఆ ప్రొఫెషన్ కొనసాగిస్తూనే సినిమాలు చేస్తాను అని చెప్పింది. నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ ట్రైలర్ రిలీజైన కొద్ది రోజుల్లోనే అన్ని ఏరియాల బిజినెస్ కంప్లీట్ అయ్యింది. చిన్న సినిమాగా మొదలై.. ట్రేడ్ లో రెస్పాన్స్ తెచ్చుకుంది మిస్టర్ ప్రెగ్నెంట్. తెలుగులో ఇలాంటి డిఫరెంట్ మూవీ చేసిన క్రెడిట్ మా సంస్థకు దక్కుతుంది. డైరెక్టర్ శ్రీనివాస్ ఈ కథ చెప్పినప్పుడు కొత్తగా ఉందనిపించింది. మా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఫ్యామిలీ నుంచి వుమెన్స్ ను కూర్చోబెట్టి డైరెక్టర్ తో ఈ కథ చెప్పించాను. మా సినిమాను చూసి మైత్రీ లాంటి పెద్ద సంస్థ డిస్ట్రిబ్యూషన్ చేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి మాట్లాడుతూ స్టోరీ సెలెక్షన్ అంతా అన్నయ్య అప్పిరెడ్డి చూసుకుంటారు. యూఎస్ లో 100 స్క్రీన్స్ లో రిలీజ్ చేస్తున్నాం. నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అప్పిరెడ్డి కథ విని బాగుందని చెప్పారు. మంచి ఎమోషనల్ కంటెంట్ ఉంది. ఎంటర్ టైన్ మెంట్ కూడా ఉంది. అప్పిరెడ్డి జడ్జిమెంట్ మీద నమ్మకంతో ఈ సినిమా చేశాం అన్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com